శ్రీరస్తు. 684

మానినీమణి.

353.

ఇది

వనప్పాకము - శ్రీనివాసాచార్యులు(బిఏ)గారిచే

రచితమైన పద్యకావ్యము.

894.8131
SRI-M

శ్రీవైజయంతినుండి తత్పత్రికాధిపతుల యనుమతిచేఁ

బునర్ముద్రితమైనది.

చెన్నపురి:

శ్రీవైజయంతిముద్రాశాలలో

ముద్రితము.

1897

వెల ౧ అణా.

శ్రీరస్తు. 684

మా ని నీ మ ణి.

ఇది

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు(బిఏ)గారిచే

రచితమైన పద్యకావ్యము.

894.8131
SRI-M

శ్రీవైజయంతినుండి తత్పత్రికాధిపతుల యనుమతిచేఁ

బునర్ముద్రితమైనది.

చెన్నపురి:

శ్రీవైజయంతిముద్రాశాలలో

ముద్రితము.

1897

వెల ౧ అణా.

శ్రీరస్తు.

మానినీమణి.

ఆ,వె. ఈ నగంబుపైన నెంతయుఁ దెగువమై
నిట్లు నిల్చి బయల నీక్షణంబు
నిలిపి యట్టె చూచి యులుకు నీ చెలువ యె
వ్వనికి సతియొ యేల పదరు నొక్కొ? 1

తే,గీ. తన్ను వెన్నాడు చిఱుతలఁ దలిరుబోణి
చూచి కంపించి మగుడఁ దాఁజూచు బయల
నకట! దుఃఖంబు మోమున నలముకొనఁగ;
నిట్టులాబాలురను గాంచి యేల యడలు? 2

క. ఆహా! కొండల నటియన్
బాహాటంబుగ నెగడెడు పటుభీకరమౌ
సాహసమును గని తానిటు
రాహువపసగతశశి యన భ్రమందెడు నొక్కొ? 3

తే,గీ. దీని కేఁక సందియంబేమి? తెల్లనైన
యల్లకేతనంబాకసమందుఁ బవన
చాలితంబుగా నెంతయు సంతసంబు
మోమునఁ జెలంగ నానందమునను జూచు. 4

క. అటుగాకది కన్నులపన్
దటుకునఁ గానఁబడనియెడఁ దల్లడమొందున్

గుటిలాలక, యదియేలొకొ
కటకట ! యీ సతిమగఁడెలకలనన్ గలఁడో ? 5

క. అట్టులె యుండం బోలును;
గట్టలుకన్ వైరిసేనఁ గదనమునందున్
మట్టఁగ వచ్చిన పతికిన్
గట్టఁడు లను లేమి సేయఁ గడఁగెద కోర్కెన్. 6

క. అని యెద బొగులుచు నాతని
నని జూడఁ దలంచి పడఁతి యట నిల్చెనొకో ?
మనమున భయములు నిగుడఁగఁ
దనయుల బాధలఁ గనంగఁ దరుణికి నగునే ? 7

ఉ. తల్లి ! యిదేల మమ్ము నురుదారుణకంటకసంవృతాపనిన్
డిల్లపడంగఁ జేసెదవు, డించదె యక్కటికం బటంచు ప్ర-
ఫుల్లముఖాబ్జము ల్వనటఁ బొల్పుల వీడఁగఁ బల్కువారొ నా
నల్లనఁ దల్లిఁ గన్గొనుచు నక్కట ! కుందెద రల్ల బాలకుల్. 8

ఆ, వె. చీర కొంగుఁ బట్టి చెలిమిమై నల్లన
లాగుబాలురఁ గని లలన చింత
గూరు నకట ! వారి కేరీతిఁ దెలియును
దల్లియెడఁదఁ గలుగు తల్లడంబు. 9

క. అరులదె పరుగిడువారలు,
కరమును మింటన్ ధ్వజమది కాంతుల నీనన్,
దరుణియు సంతసమెడఁదఁ గ
దుర మందస్మిత మలరఁగఁ దులుతునఁ జూచెన్. 10

తే.గీ. "అరులు పాఱెరి, నాప్రియుఁ డురుజయంబు
నొందె, శ్రీనాథు కరుణచే నొసరె నేఁడె
నాకు మాంగల్యవిభవంబు, నాదుకుట్ట
లకును దమతండ్రి కౌఁగిలి లబ్ధ మయ్యె". 11

సీ. అని యాసతీమణి మనమునఁ దలపోసి మోదమాననమున మొలకలెత్తఁ
జిన్నికుఱ్ఱలఁ జూచి చెలువాఱుప్రీతిమైఁ గదియంగఁ జేయుచుఁ గౌఁగిలించి
హృదయంబుకరుణచే నెంతయుఁ గరఁగానోయనఁగన్నుఁగవబాష్పములముక్కొనఁగ
గోటఁ గన్నీటిని మీటి పైఁటచెఱంగుచేఁ గన్నులఁ దుడిచి చెలిమి వెలయఁ
జటియలోఁ దననాథుని జాడ నెఱుఁగ
లేక కన్నులు విచ్చి యాలేమ నల్ల
డలను బరికించి పరికించి కలను విచ్చి
యునికిఁ గన్గొని పతిఁ జేర నున్నయెడను. 12

తే.గీ. కదనరంగంబు విడనాడి పదరి పాఱు
వైరివాహిని నొక్కఁడు భూరిబలుఁడు
పటుతరంబులౌ నారాచపటలి వింటఁ
గూర్చి యేయుచు నవివచ్చెఁ గొండదరికి. 13

క. మిలమిలమను కాంతు లడరఁ
బ్రళయాగ్నిచ్ఛటలఁ బోలి పటుతరతాపం
బలమంగ దిశలక్ వచ్చెను
లలితాంగిదరికి ములుకులు లాఘవ మొసరక్. 14

ఉ. అక్కట! పుష్పమున్ దెగడు నందము మార్దవమున్ జెలంగఁ బెం
పెక్కిన యీ సతీమణికి నేగతి నిక్కటుమార్గణాళిచేఁ

జిక్కక నిల్వఁబోలు నిఁకఁ, జిన్నికుమారులఁ బ్రోచువారు లే
రిక్కడ,వీరిఁ గూల్చినొకొ యీయములుకుంగములయ్యొ క్రూరతన్ ?15

క. అదె యా కాంతామణి ము
ల్కాదఁ దగులం బుడమిఁ దూలె;హిమకరనిభమా
వదనము తరుణికి వాఁడెను
హృదయమునందలి రుధిరము లెంతయు నుబ్బన్. 16.

క. పైఁటయు నెత్తుటఁ దడియఁగఁ
బాటలగంధికి నరుణిమ పాటిలె,నిసుఁగుల్
గాటపు వంతలఁ బొరయఁగ
మాటలులే కవనిఁ గూలె మానిని యకటా. 17

* * * * * *

ఆ,వె. అంత వైరిసేన నతిమతి జక్కాఁడి
పాఱఁదోలి ప్రియను బాలకులను
జూడఁ గోరి శౌర్యశోణితనేత్రుఁడొ
కండు తనబిడారుఁ గాంచ నేగె. 18

ఆ,వె. చెన్నుతఱిఁగి నిలిచియున్నట్టి డేరాను
గాంచి మేరలేని కళవళంబుఁ
జెంది దిగులుపూని కంది నల్గడలను
జూచి యెదుట నొక్కశూరుఁ గాంచి. 19

క. అను నాతఁడు“ నాబాలురఁ
గొని నాప్రియ యెచ్చటఁ జనెఁ? గొందల మదరెన్
మనమున;నీకుం దెలిసిన
గొనకొని తెలుపవె?”యనంగఁ గూరిమి నతఁడున్. 20

తే,గీ. పలికె “నల్లదె మాపట్టు పర్వతంబు
మీఁదఁ గనుపట్టె నిప్పుడె మీపడంతి,
కాన నటఁ జూడఁ దగునయ్య గరిత”నంచు,
నంత నామాట విని యాతఁడగముఁ జేరి. 21

క. “ఏలాకో యీనగమున నిటు
బాలురఁ గూడికొని కరము బాధలుపడునో
వాలుంగంటి”యటంచును
జాలిం మాలుచుఁ బిలిచెను “జానా”యనుచున్. 22

తే,గీ. వినుఁగు లాయెల్గు నాలించి నిలిచి జనకుఁ
జూడ నద్దెసలను గాంచి “యీడ నున్న
వారమయ్య రమ్మ”నుచును బల్కునులివు
వినుచు నయ్యెడఁ జేరెను వీరవరుఁడు. 23

క. అంతం బాలుర తండ్రిని
జెంతం గని నోటఁ గరముఁ జేర్చుచు “జనకా!
వంతలఁ బొరలుచుఁ దల్లియు
వింతగ నిందె నిదురించె విను”మని పలుకన్. 24

క. జల్లన నొడ లమ్మానిని
నల్లనఁ గని కండ్ల బాష్ప మలముఁగ నెంతే
నుల్లము చెదరఁగ నిలిచెను
మల్లడిగొనుచింత నడలి నందుని పగిదిన్. 25

తే,గీ. అంత నొక్కింత తెలివొంది యవనిఁ గూలి
యున్న కనకాంగి దరిఁ జేరి యుస్సురనుచు

నెంతయును నెత్తుటను దోఁగి వంతగూర్చి
చెలియ వదనంబుఁ బొడఁగాంచి పలుకు నతఁడు. 26

చ. "చెలియరో! నన్నుఁ గాంచి కడుఁజెల్మిని బల్మిఁ గౌఁగిలించి నా
యలసటఁ దీర్తువంచు నెద నక్కట! యెన్నితిఁ గాని నిన్ను నీ
మలపయి నిట్లు ఖేదమున బ్రాన్పడి చూచెద నంచు నెన్న, నా
నలువ విధించెఁగా యిటులు నానొసటం గడునిర్దయాత్ముఁడై" 27

సీ. శీతాంశుకిరణాళిచేఁ దనచెలువంబుఁ దలఁగిన తమ్మిని బోలుచున్మోము
వాతాహతిం దూలి భూతలంబున నొఱఁగినతీఁగఁ బోలిన వనితమేను
నిశితాసికృత్తమై నిగ్గులఁ బాసినచిగురులఁ బురడించు చెలువపెదవు
లతిమత్తసింధురవితతిచే నూడ్వంగఁబడుతూండ్ల సరిపోలు పడఁతికేలుఁ
గాంచి చింతించి పలవించి కలవరించి
ములుకు నెదఁ జూచి చేఁజాచి తలఁకు దాఁచి
చివ్వనను దూసి మది గాసి చెలఁగ రోసి
బాలురం గాంచి శోకించి పలికె నిట్లు. 28

తే,గీ. "వరద! లోకైకరక్షక! వాసుదేవ!
భక్తజనఖేదపరిహారి! పార్థసచివ!
కరుణ యలరంగ నాదేవిఁ గావవయ్య
గరుడవాహన! శేషాహివరశయాన!" 29

తే,గీ. అనుచు శ్రీనాథుఁ జిత్తంబునందుఁ జేర్చి
పనవ,నొకబాలుఁ డాతనిపజ్జఁ జేరి
"తండ్రి! నిదురించుతల్లిని దగు నె లేప
నిట్లు, నిదురవీడిన లేచు నింతయేల!" 30

క. అని పలుకఁగ నింకొక్కం
డనుఁ "దండ్రీ! యిదె కదలెడు నమ్మచరణముల్
కనుమా"యన నాతఁడు వం
తనడఁచి చూడఁగఁ బడంతితనువును గదలెన్. 31

తే,గీ. అంత నవ్వీరవరుఁడు దా ననుఁగుసుతుల
నుడుల నాలించి చింతలఁ గడపఁ దలఁచి
"శ్రీమనోహరు నెదఁ దాల్చి చెలఁగువారి
కకట! చింతలు వొట్టునే యనుచు" నెన్ని. 32

తే,గీ. లేచి పద్మాస్యఁ బరికించి లీల సరసి
రుహముపై నటించు నళినివహమునాఁగ
వదనమును గ్రమ్ముచికురాళిఁ బాణిఁ ద్రోచి
చుంచు దువ్వుచు నిట్లనె మించుకూర్మి. 33

క. "సకియా! కన్నులఁ దెఱచుచు
నిఁక నీ బాలురఁ గను; మెద నెంతయుఁ జింతన్
దుకతుక గ్రాఁగెడు నాకున్
వికసనమిడ వేల యింక వినవేల? చెలీ! 34

ఉ. కన్నులఁ జూడవేల యిటు గాటపు వంతల డిల్లపోవు న
న్నన్నులమిన్న! బాలురిదె యార్తిని గుందెద రింక నైన వా
రి న్నయమారఁగాఁ దిగిచి రెక్కొనుకూరిమిఁ గౌఁగిలింపఁగా
నెన్న విదేల? యీములుకు నేమనఁ జాలుదు నిన్ను నొంచెనే. 35

చ. చెలియరో! నిన్నుఁ గూడి యిఁకఁ జెందఁగ వచ్చు ముదంబటంచు నే
నెలమిఁ దలంచి రానకట! యీ కటుమార్గణమిట్లు నీదు మే

నలయుఁగ పక్షమందుఁ జొఱ నర్మిలి నాకముఁ జేరఁ గోరి యీ
కలఁతల నాకుఁ గూర్చితివె, గాటపు వంతల బాలు రేఁవ్వఁగన్. 36

క. బాలా! నినుఁ బాసి పుడమి
నేలీల నసువులఁ దాల్చి యిఁక మనువాఁడన్ !
బాలుర నిన్నుఁ దలంచుచుఁ
మాలఁగ నెట్లోర్తుఁ జూచి తూఁగెడుమదిలోన్ ! 37

ఉత్సాహ. బాల! వాఁడి యైన ములుకు-పక్షమందుఁ జొచ్చినన్
నీలమేఘవర్ణ వరదు-నెమ్మిఁ దలఁచినావొ! యీ
బాలుర నిటు వీడి యేగ-భావమెట్లు లోర్చెనే!
జాలిఁ గుందుమమ్ము వేగ-సారసాక్షి చూడుమా. 38

ఆ.వె. అనుచు నెడఁదఁ బొగిలి యలమినశోకంబు
వలనఁ బనవి పసవి పద్మదళము
లందుఁ గ్రాలెడు హిమబిందువులను బోలెఁ
గనులఁ గ్రమ్మబాష్పకణము లురల. 39

తే.గీ. చెలియ మోమునఁ దనమోముఁ జేర్చి హృదయ
మగల వాపోవు నాతనియందు విజయ
సారథి కరుణించె; భళిర! భూరిశోక
కృశితభక్తుల వీడునే కేశవుండు 40

ఉ. చందురుఁ డంబరంబు విడి చయ్యన నేగిన భానుఁ డుప్పరం
బందుఁ జెలంగఁ బద్మములు హారిగతిన్ వికసించులీల నా
సుందరి నేత్రముల్ దెఱచె శూరవరాఢ్యు వసుం గనంగ; నా
మందరధారిఁ జిత్తమున మానక కొల్చిన వంతలుండునే. 41

చ. వరదుని లోకరక్షకు నవార్యసుధీప్రదు నాశ్రితస్తవో
త్కరు నురుశౌర్యరంజితుని గామితదాయి ముకుందు మానిహృ
న్నిరతుని బాపదూరు సితనీరజనేత్రు రమామనోహరున్
నిరతముఁ గొల్చువారి కిల నెవ్వగ దొట్టునె భీతి గల్గునే. 42

తే,గీ. అంత నొకకొన్ని నాళ్లకు నతివ తేలు
కొనియె నావిరుఁ డెంతయుఁ గూర్మి శ్రీశుఁ
గొలువ, బుధుతల మదిలోన గుబ్బటిల్ల
ముదము, లిందిరానాధుఁడు సదయుఁ డగుట. 43

తే,గీ. మానినీమణి యనుకృతి నా నిశాట
గర్వపరిహారియైన శ్రీకాంతు కరుణ
చేత రచియించె నిట్టులు శ్రీనివాస
శర్మ సుకవివరేణ్యుల శరణు చొచ్చి. 44

క. బాలుం డీతఁడు వీనిని
బోలదె లాలింప ననుచు బుధులు ననున్ దా
మోలిన్ బ్రోవరె కరుణన్?
గోలన్ దిట్టఁ దగునొక్కొ కోవిదుల కెటన్? 45.

శ్రీరస్తు.

శివాజి

పనప్పాకము - శ్రీనివాసాచార్యులు (బి-ఏ) గారిచే

రచింపఁబడిన నూతన నాటకము.

వెల ౧౦ అణాలు.

పండితులయభిప్రాయములు.

ఆంధ్రభాషాసంజీవని పత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ కొక్కొండ-వేంకటరత్నము పంతులుగారిట్లు వ్రాయుచున్నారు:—

శివాజి నాటకము—ఇది, శ్రీమచ్చెన్నపురిలో నెలకొనియున్న వైజయంతీ ముద్రాశాలకును, వైజయంతీ నామక మాసపంచికకును, నధ్యక్షులై యున్న బ్ర॥ మ॥ పనప్పాకము-శ్రీనివాసాచార్యులు, బి. ఏ. గారిచే రచితము, ప్రకటితము, మఱి మాకుం బ్రేషితము. ఈగ్రంథంబుం బాగుగ నారసినారము. ఇందు నాందిగం దనరిన పద్యరత్నము ప్రస్తుత వస్తు బీజంబుగ ముద్రాలంకార ముద్రితమై బహ్వర్థగర్భనిభాసురంబుగం బఱగుచుండుటవలన నెన్నిమాఱులు చదివినను మాకుం దనివిదీఱకున్నది. కాన దాని నిట నుదాహరింతుము.

“ శా. శ్రీపతియందు నేర్పుమెయిఁ జిత్తము నందలపోయు లేకయా

పాపమతుల్ సుయోధనప్రముఖుల్ పనుగట్టిఁ జూచినన్

గోపముడించిసర్వగుణగుంభితసన్నుతవిశ్వరూపముఙ్
దోఁపఁగఁజేసికౌరవులదుర్ణయమాఁపినకృష్ణుఁడోముతఙ్."

అని యింతరసవంతముగ నీ నాటకగ్రంథము నంతయు రచియించిన యేత
త్కృతికర్త ప్రౌఢకవి యయ్యును,

"ఆ,వె. కవియొచితుతవాఁడుఘననాటకసుముది
తాత్ములీరు, మేమొయల్పులైన
నటులమయ్యలార! నర్మిలిమావగు
తప్పులోర్చికనుఁడుపయదలిగ్వ."

అను నీపద్యంబు వ్రాయుటందలంప,

"శ్లో. క్వసూర్యప్రభవొవంశగిక్వచాల్పవిషయామతిః
తితీర్షందుస్తరంమోహాదుడుపేనాస్మిసాగరమ్."

అను నీకాళిదాసకవీంద్రశ్లోకరత్నము జ్ఞప్తికివచ్చుచున్నది. పణ్డితులసచ్చ
రిత్ర మిట్టిదేకద?

పంచరత్నములు.

తే,గీ. ఖేచరోల్లాసమనుగద్యకృతినొసర్చెఁ
బద్యకృతినిసతీమణిభాసిలఁగను
జేసెనుశివాజినాటకమీసమయము
నందుఁగావించెశ్రీనివాసార్యుఁడౌర.

ఆ,వె కథయొవిరసమరయఁగడురసాభాసంబు
గాను గానఁబడెడునైననీశి
వాజినాటకమునుబరఁగించెఁబనపాక
శ్రీనివాసకవివరిష్ఠుఁడుగద.

క. ఈసరసుఁడుస్వాఖ్యాదిమ
ఘాసురవర్ణైక్యకలనఁబట్టియొకో శివా
జీసన్నాటక మొనరిచె
నీసాయూరోహణమున నెగడుటనొక్కో.

ఉ. ఆపదఁజెందియున్న యపుడైన స్వజాతిదిధర్మ మేదఁగా
నోపఁడు దాని నేదుకొను నుత్తముఁడంచని తెల్పు నుత్తమ
స్త్రీపతి గాఁగ నొక్కనివరించి మఱొక్కనిఁ బొందదెందునా
నీపరమార్థముం దెలుపు నీకృతి ధర్మనిరూపకంబుగా.

క. పనపాక శ్రీనివాసా
స్యానిఁ దత్కృతిని శివాజిను సుగుణయును శ్రీ
జననితనుమధ్య ప్రోచున్
దనువిను తించుటను బిల్వనాథుఁడు ప్రీతిన్.

అని కృతిం బ్రశంసించుచుఁ గృతికర్తనాశీర్వదించుచున్నాము.

శివుఁడర్థనారీశ్వరుఁడగుటనో, యీశివాజి నాటకము వెల యఱరూపాయెను.

బ్రహ్మశ్రీ వావిలాల-వాసుదేవశాస్త్రిలుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఉ. ద్రావిడవిప్రసూతి బహుతత్పరతం దెలుఁగుం గ్రహించివి
ద్యావరుఁడైకవీంద్రుఁడయి తండ్రికడం గురుపాదభక్తినొం
దేనఁబలంగ స్వాన్యనృపనీతివిశేషములందికొంచుఁబ
న్నావహతీర్థమాడి విబుధాదృతుఁడౌ బలవైజయంతిలో.

క. అద్వైతిగురుండు విశి
ష్టాద్వైతిగురుండు సరిగ నానందింపన్
హృద్వీథి శైవవైష్ణవ
పద్వసజములాశ్రయించు ప్రతిభలుగంటే!

సీ. జగదీశసుభక్తసజ్జనసభఁ బ్రసిద్ధి నిలుపు నేతఁ బెంచిన గుణతతి
యు న్యాయమతులు చనన న్యాయమతులఁ గొనవాడ నేర్పరి చిన్నాకు పుష్పభాల
వైజయంతీ రేఖ వైజయంతీ లేఖఁ జెన్నొందు సెనే చేతి కలము
పత్రి తేజ్యులమలంచి ప్రతిభ స్ఫూర్జ్యతలు వెంచి పలులు నేర్పుగను సహగసు
శోధితాంతఃకరణత, వయోఽధికుఁడని
పండితాన్వయమాత్రకఁ బ్రాహ్మణుఁడని
చిత్రగతి నా దెసను మీకు మైత్రి పొసగె
శ్రీనివాసదయావాస శ్రీనివాస !

తే,గీ. తత్త్వమానయ నేరక తగుగుమను మ
ద్రవిడజనులు దెనుంగును దప్పనట్టి
నాంధ్రము నలంకరించి విఖ్యాతిఁ గాంచఁ
త్యాగరాజు మొదలి సాత్త్వికము రేకలను.

తే,గీ. మహాత్మ్యపదమట్టికము ప్రౌఢ సహాయనతి
మత్కృతులు పంపితిరి భవత్కృతములు
సరసపదనామృతము గ్రోలి సంతృప్తు
దీవనలి దెద వారిఁ జిరంజీవులనుచు.

ఉ. గోఁపిడి మై మొగల్ వన్నుఁ జాఁ దూలించి కోనలఁ బొంచి పొంగుతా
రేఁపఁగఁ గొండయొల్కు యని త్రిప్పలఁ గూల్చి తదీయ సైన్యముల్
ప్రాపి దెస్వీయ భూమికి శివాజి, శివాజి; తమూర్జితోస్న తుల్
రూపక రూపకంబుగ నిరూఢి మొనర్చిన కీర్తి గాంచితే.

ఉ. దిక్కఱి సద్గుణంబుగను దీనులఁ బ్రోచు భవానియండ నైఁ
జక్కని కేఁడు మాళులకుఁ జాలని వేళను లోఁగియుండ మానిం
ద్రెక్కొను సూత్రధర్మమును బెంపక మేల్పడి దేశసేవ నా
నిక్కపు వస్తునారయఁ గనింప దెసంతస మొక్కవారికిన్.

తే.గీ. నాటివిస్తరమును బూర్వనీతివమ్ము
నాటుమీరఁ దానిని బుధులాదరింత్రు
మఱియు సర్వకళాభిజ్ఞుల మహితకీర్తి
వసె నిపుడు దీని సర్వత్ర ప్రకటపఱచి.

M. R. Ry. SREEMAN D. KRISHNAMA CHARLU GARU,
President, *Sarasa Vinodini Sabha*, *Bellary*, writes—
* * * I have gone through your beautiful Drama "Sivaji" with pleasure. Your father might have told you that I have myself dramatised the History of Sivaji. Our plots have nothing in common between them except the historical portion. Your progress from a prose writer to a poet and from a Poet to a Dramatist is very gratifying. * * *

బ్రహ్మశ్రీ కోలాచలం-శ్రీనివాసరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

సీసమాలిక.

మహామహీయ స్వత్వమహిమను మహిలోన వ్యాపింపఁజేయఁగాఁ బుట్టఁబట్టి
ఔరంగజేబను యవనుఁ బెన్నమురంబు నా మారివిస్మృతి నలియఁజేయు
మహారాష్ట్రమహి నేలు మహనీయుఁడు శివాజి వాని నిదంచించిన సుగలోన
హిందూమతంబును బోంది లంపఁ బనిఁబూని వెలివారిఁ దురకలఁ దఱిమి పట్టి
కోటలుగట్టించి కోనకోకను దాని సామువాసన కేగి పోరు పటుంబుఁ
జూపఁ దంబంచిన పోరులు ననుపనులు బట్టిరి, పట్టితో వానిఁ జెఱను
బెట్టిరియాకీర్తిఁ బెను కాలమరిగెను దుపకోకదిన మునఁగో యశశాస్త్రి
నిమసాపత్రికా ప్రబన్ధమ్ముగ్యుతిఁ దెలుపంబుఁగలవినాటినిపరించి
కళాత్రిణముగోరఁ "నటి కయినా సినిపుఁ గాదుగాద" నిసల్కఁగంబు కంత
కాఁబునిపలిక్కఁగఁ దెలుగంబు ముఁగవజేని దెనాహాంస్ఫుఁగఁ దిమిఁ జూఁచ
దాచన నాటుల సంబింవిపంచెను గాని సన్నత్రీనిఁ గలపుఁ జేయుఁ

విస్మితుఁజెంది వీసువెరవుఁగా నూహించి భటులతోఁ బలికెను బ్రాహ్మణులను భోజనంబిడవలె నోజమీరఁగ వారి రప్పింపుఁడని చెప్పి యొప్పించి ద్విజులను బిలిపించి తెలిపి రహస్యంబుగ నంపలో నాహారమంపి నేతుల గొన్ని పూవులు నేసి కుటిలవృత్తి వహించి పుత్రునితోఁ గూడఁ బోటికి నుంచి కారాగృహము వీడి కడఁజనె నీవార్త పాదుషా విని మది భయముఁ బూని భటులను బంపెను బటుబాహుబలయుతధీరుల శూరుల దిక్కుదిక్కు— నిటు కొన్ని దినములు చటులోగ్రహావక్రీడ సలుపుచు యవనులఁ జంపి తుదను దైవవశంబున దివికేగె నదివిని పాదుషా పట్టి తాపంబుఁ జెంది మూర్ఛిలి మఱలఁ దెలిసి మునిఁగె దుఃఖాగ్నిఁ బరుని నెవ్వనిఁ దాను బతిగఁ గో నను చుఁ బ్రతినఁ బట్టె నాగడమిది యని యెవరెన్ని చెప్పిన స్థిరము గాను మది నెంచక శివాజి మహిమలు గొనియాడి రేపగళ్లు నుండఁ దైవవశము భటులొక శిశువును బట్టి తెచ్చిరి వాని శంభాజి సుతుఁడని సంభ్రమించి వానిపోషణ యందు వ్యసనంబు నేమఱి కన్నె గాఁ బ్రదుకు నుదక న్నె కన్నె నను కథ నంతయును వారి మృదుపదవాక్యచమత్కృతి పసిఁడి నెనకు— లాగున వర్ణించి లాలితంబుగ వ్రాసి చదువు వారలకును జవ్వు బుట్టఁ

గీ. జేసి వాసిఁ గనుచుఁ జెలిమి రెట్టింపఁగఁ
బొత్తమొకటి నాకుఁ బొత్తమలరఁ
బంపఁ జదివి నాదు భావంబుఁ దెలిపితి
నింకనుండి యిడితి నంపనముల.

శశిలేఖ.

శివాజీ, (నాటకము.)

మహారాష్ట్రప్రభువగు శివాజినిగుఱించి హిందూదేశచరిత్రములోనుండు కొన్ని యంశములం బట్టి శ్రీమాన్ పనప్పాకము శ్రీనివాసాచార్యకవి సుస్థిరఁ జేసి

టకమును సంతరించెను. ఈ బాలకవి యిదివఱకు కొన్ని వచనప్రబంధములు, కొన్ని పద్యకావ్యములను, వ్రాసి మనరాజధానిలోనుండు కవివర్యులచే సన్మానింపంబడియున్నారు. వచనరూపముగా వీరు వ్రాసిన ఖేచరోల్లాసము, పద్యరూపముగ వ్రాయంబడిన సతీమణి వీరిపాండిత్యమును, కవననైపుణ్యమును జెప్పక జెప్పుచున్నవి. మఱి యిపుడు నాటకమును వ్రాసిరి. ఈనాటకముయొక్క రచనను బట్టిచూడఁగా శ్రీనివాసాచార్యులవారి కవనమునకు వన్నె హెచ్చుచున్నదని రసికులకు విశదమగుననుటకు సందియంబులేదు. వేయిమాటలేల, యీగ్రంథములను జూచునట్టిభాగ్యము మాకలవడినపుడు, మనయాంధ్రభాషకును, మనదేశమునకును మంచిదశవచ్చుచున్నదని నమ్మిహర్షించువారము. సింహము గర్భవాసమున సింగపుకొదమేగదా జన్మించును. అన్యథా సంభవించుట యీశ్వరసంకల్పమునకు విరుద్ధముకదా! కాంగ్రెసు మహాసభ కగ్రాసనాధిపతిగనుండుటకును గవర్నరు జనరల్ గారిశాసన నిర్మాణసభకు మనరాజధాని తరపున మెంబరుగనుండుటకును, నవద్వీపములోనుండు పండితగోష్ఠిచే 'విద్యావినోది' యని ఘనతం గనుటకును, దగిన హానరబిల్ రాయబహద్దర్ శ్రీమాన్ పనప్పాకము అనంతాచార్యవర్య పుత్రరత్నమునకట్టి భాషాభిమానము, పాండిత్యము, గలుగుట యబ్బురంబె. ఈనాటకమును మేము పలుమరుచదివి యానందించితిమి. కాళిదాసాది మహాకవులు వ్రాసిన గొప్పగ్రంథములను రసాభాసముచేసి, తర్జుమాచేయుటకంటె మన శ్రీనివాసాచార్యులవలె నూతన నాటకములను పాండిత్యముగలవారు వ్రాసి లోకోపకారులగుట శ్రేయము.

బ్రహ్మశ్రీ శృంగారకవి సర్వారాయుఁడుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఉ॥ వ్రాసితిగద్యపద్యములఁ గాలసతీమణి, మున్ను ఖేచరో
ల్లాసముగద్యసత్కృతుల లంబొనఁగించితి, విప్డు నాటకం
బై సమపూర్ణఁజేసితి శివాజి చరిత్రము, శ్రీనివాస! నీ
కేసరిచెప్పవొప్పు? నెఱకైతనుచెప్పుమొసాక్షికావ్యతోన్.

మ. పదలాలిత్యము నర్థగౌరవము భావప్రక్రియల్ పాకసం
పదభాషాపటిమంబలంకరణశోభావ్యాప్తిమాధుర్యసం
గతిలంబౌరసయుక్తియుం బొసఁగు నీదివ్యచ్ఛివాజీచరి
త్రమగుం గావ్యకుమారికాభరణపత్త్రప్రాయమైయుండెరా.

M. R. Ry. P. RAMA RAYANINGARU, M.A. OF KALAHASTI WRITES :—

I thank you for sending me a copy of your *Sivajee*. Accept my warmest congratulations once again, for having distinguished yourself as the author of an interesting work.

Like your *Sateemani*, your *Sivajee* is a desirable departure from the ordinary run of the Telugu Literary productions. In this, I believe we have for the first time, a Telugu Historical Play, worth the name. And I am very glad to say, you have done in every way ample justice to the play.

M. R. Ry. K. AIYAR OF MADRAS WRITES :—

I had the good fortune to go through your recently published drama viz., "*Sivajee*". * * In poetic diction, your drama is far superior to your own *Sateemani*. The conduct of Sivajee is highly acceptable and that of Neesa, the daughter of Aurangazeeb, admirable. On the whole your drama may be considered as a success. Please accept this stanza as a poor but sincere tribute to your merits.

ఉ. చేకొని వర్తమానకవిశేఖరచిత్తములర్పగోత్తన
పాకమునందు సత్కృతిపవిత్రమ్రాయఁగ నేర్పు బద్దెయుంగాంచు

ప్రైకము శ్రీనివాసకవిభాగ్యమిఁకేమన ! నాట్యరంగమం
కృతియుం బ్రయోగమునకెక్కు నటించువచింతునమ్మికన్.

THE MADRAS STANDARD.

: congratulate Mr. P. Srinivasa Charlu B. A., on the
he has so deservedly achieved on his second publi-
* * * The present work "Sivaji," an historical drama
.nplete delineation in Telugu of the life of an Indian
of historical fame. Though in verse the style adopted
'e in the running with the Telugu literature of the
Vt day. The whole plot is nicely divided into different
succes each depicting a separate subject. The little book
cation rofitably be introduced into schools and colleges as
is a co -book. The binding is neat and fully oriental in
appearance, in a way suggesting the contents within.

బ్రహ్మశ్రీ వడ్డాది-సుబ్బారాయఁడుగారిట్లు వ్రాయుచున్నారు.

ఉ. వందనమాచరింతు మఖవద్రచితంబు శివాజినందితిన్
డెందము సంతసంపడెఁ బఠించుటచేనది తేనెతుంపురుల్
చిందెడు తేటమాటలను చిందెడునీకృతి పాత్రశాలలం
దిందుకళాపతంసుకృప నెప్పుడు నాట్యమునర్పఁగావుతన్.

మఱియు.

" సీ. చేఁజాచియుంచఁ జెలిమి మైదరిఁ జేర్చియుంతి మోముటు ద్రిప్పియేలతోఁల
నెలుఁగిచ్చి పికముల నెలమిరానిచ్చి రామలఁబిల్చియుట్టులుమలఁప నేల

మోముఁజూపినవచ్చుమురిపంపుఁదేఁటులముక్కునఁగినిసెపిం త్తేదేల
తియ్యనిమాటలకొయ్యవచ్చినచిల్కవలపుఁబైఁటవిదిల్చికలనేల
కలికియీజాడరాజహంసలుఁబికములు
మధుకరశుకంబులివెవచ్చిమనికితపడి
నిన్నుఁగన్గొనిమగిడెడి; నెమ్మిగనుచు
వీనిలాలించిమురియవువింతగాదె.”

ఇత్యాది రసవత్పద్యంబులును నింకను నిందుం గానవచ్చెడు గర్వశ్యాది విశేషంబులుం బరికింప మీకృతివిషయమున నాకు స్ఫురియించిన చాటుకృటి యీక్రిందం బొందుపఱిచి విరమించుచున్నాఁడను.

చాటుపద్యము.

“ ఉ. ఎన్నఁడు నేరిచెం బెళుకులీ చెలికన్నులు కాలుకమ్ముల
న్నన్న కురుల్ పిఱుందుమబటువై పటువై ఖరిగైకొనెంగదే
మొన్న గదమ్మ పిన్న మొన మొల్కలు నేఁడి దెముద్దరాలికేఁ
జన్నులు గొప్పలై పయిఁట సందున దాఁగిలిమూఁతలాడెడుఁ.”

బ్రహ్మశ్రీ శలపాక-వేంకటసూర్యప్రకాశప్రధానిగారిట్లు వ్రాయుచున్నారు:—

సీ. ఒకచోటఁగరుణారసోజ్జ్వలస్థానమైయొకచక్కిశృంగారమొలుకునదయి
యొకవంకవీరరసోదంచితంబయియొకయోరరౌద్రరసకలితమయి
యొకదిక్కునభయానకపూరితంబయియొకదెసశోకరసోదితమయి
యొకతావునందుగర్వకవిత్వఖనియయియొకమూలబంధవృత్తకరమెయి
యంతటనుసులభార్థపదాంచితమయి
పాఠకజనోత్కరాహ్లాదపథమునగుచుఁ
జనుఁబనప్పాకశ్రీనివాసరచితమయి
తేటఁగనుశివాజీయనెడునాటకంబు.

STREEDHARMABODHINI

BY

743.

MALLADY SURYANARAYANA SASTRI,

Telugu Pandit. Board High School, Amalapur.

FOR THE USE OF GIRLS

OF THE 2ND, 3RD AND 4TH STANDARDS.

COCANADA:

PRINTED BY THE PROPRIETOR P. BRAHMANANDA ROW AT THE SUJANARANJANI PRESS AND PUBLISHED BY THE AUTHOR. 1904.

Copy right Registered.

శ్రీరస్తు.

స్త్రీధర్మబోధిని.

ఇది

అమలాపురము బోర్డు హైస్కూలునందాంధ్రోపాధ్యాయుఁడగు

మల్లాది సూర్యనారాయణ శాస్త్రిచే రచింపఁబడి

కాకినాడ:

సుజనరంజనీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

1904.

Copy-Right] [Registered.

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీ ధర్మబోధిని.

2 వ తరగతి పద్యములు.

క॥ శ్రీరమణీమణి సిరినిడు
భారతి విద్యలనొసంగుఁ బార్వతివిద్యా
ధీరుని వరు సౌభాగ్యము
గారాబముచేతఁ జదువుకన్నెల కొసఁగున్॥ 1

స్త్రీలకు విద్యరామి నష్టములు.

గీ॥ కొందఱెఱుఁగనివారలు క్రూరబుద్ధి
బాలికలఁ బాఠశాలలఁ బనుపఁ దగదు
ఊళ్ళనేలున లేక యుద్యోగములను
జేయునాయంచువాదంబు సేయుచుందురు॥ 2

గీ॥ కానియుపయోగములు పెక్కుగలవు బాలి
కలకుఁ జదువున నిప్పటికాలమునకుఁ
దగినరీతిని ధర్మంబుదాటరాక
చెప్పెదనుగొన్ని పండితుల్ చిత్తగింప॥ 3

---

1. శ్రీరమణీమణి = లక్ష్మీదేవి, సిరిన్ = సంపత్తును, భారతి = సరస్వతి, పార్వతి = గౌరి, విద్యాధీరుని = చదువునందుఁ దెలివిగలవానిని, వరున్ = మగనిని, సౌభాగ్యము = సుభగత్వము, ఒసఁగున్ = ఇచ్చును. 2. క్రూరబుద్ధిన్ = చెడుబుద్ధిచే, పనుపఁదగదు = పంపఁగూడదు, వాదంబు = సంభాషణము, 3. ఉపయోగములు = లాభములు, ధర్మంబు = న్యాయము,

గీ॥ తల్లికడుపునఁ బుట్టినతఱిని బాలి
కలకు బాలురకును నేమికలదు భేద
మెదుగుకొలఁదిని మగవారి కెఱుక హెచ్చుఁ
గాంతలకు హెచ్చదేమగుఁ గారణంబు॥ 4

గీ॥ తలఁప మగవారిబుద్ధియు దాతచేత
మెలఁగు ధనమట్లు పలుతెఱంగుల మెఱుంగుఁ
బొలఁతులమతియుఁ బాతులోఁ బూడ్చఁబడిన
లోభిధన మట్లు గతిలేక లోనణఁగు॥ 5

గీ॥ ఒకటి రెండని పదిదాఁక నోలిఁగొలత
గొలుచునప్పుడు లెక్కించి కొఱఁతవడిన
యంకె లెఱుఁగక పదిమీఁద నాఱు రెండు
పదులనందగు పడఁతు లిప్పటికిఁ గలరు॥ 6

గీ॥ పడఁతులందఱు నొకచోటఁ గుడిచి కూరు
చుండి యేవైనగొడవల నుబుసుపోక
పెట్టికొనుదురు గాని యేపట్టునందు
దైవభక్తి సలుపంగఁ దలఁపుగొనరు॥ 7

---

4. తఱిని=కాలమందు, ఎఱుఁక=తెలివి, కాంతలకు=స్త్రీలకు, కారణంబు=హేతువు. 5. దాతచేతన్=దానముచేయువానిచేతిలో, పలుతెఱంగులన్=పెక్కువిధములుగా, మెఱుంగున్=ప్రకాశించును, పొలఁతులమతి=స్త్రీలబుద్ధి, గతి=దిక్కు. 6. ఓలిన్=క్రమముగా, కొఱఁతవడిన=మిగిలిన, 7. కుడిచి=తిని, ఉబుసుపోక=తోచక, సలుపంగన్=చేయుటకు, తలఁపు=ఊహను, కొనరు=గ్రహింపరు.

గీ॥ చదువు రానట్టి భార్యలు చదువుకొనిన
భర్తలునుగూడియుండుట వల్లఁ బెరుఁగు
కలిపినవిధంబు గానుండుఁ గాదె పొత్తు
గలియకర్ధానమనములఁ గలఁతపుట్టు॥ 8

గీ॥ ఎవతెయో యొర్తుతక్క నీయుర్వియందుఁ
దెలుచుగా విద్య నెఱుఁగని తరుణులెల్ల
నింటిశుచి మేనుశుచియును నెఱుఁగ రారు
కయ్యమనఁ గాలుద్రివ్వంగఁ గడఁగుచుండ్రు॥ 9

గీ॥ ఇన్నిటికిఁ గారణముచూడ నింతులకును
జదువు నేర్పక పోవుట గదయటంచుఁ
దలఁచి తమ బాలికలకు విద్యలను నేర్ప
వలయుఁదప్పక జ్ఞానంబు కలుఁగు వారు॥ 10

—* స్త్రీవిద్యానిర్వచనము, దానివలని లాభములు. *—

గీ॥ రమణులకు భారతాదిపురాణములు చ
దువఁగఁ దగినవి యనివ్యాసకవి వచించెఁ
దెలివిఁ బతిభక్తి వినయంబుఁ దెచ్చువిద్య
గాన బాలికలకు విద్య గఱపవలయు॥ 11

8. పొత్తు = స్నేహము, అర్ధానన్ = దానిచే, మనములన్ = మనస్సులందు, కలత = విరోధము, 9. ఉర్వి = భూమి, తరుణులు = స్త్రీలు, మేను = దేహము, కడఁగుచుండ్రు = ప్రయత్నింతురు. 10. ఇంతులు = స్త్రీలు, 11. రమణులకు = ఆడువారికి, కఱపవలయున్ = నేర్పవలయును.

గీ॥ మానుషీజన్మ మెత్తియు మంచిచెడ్డ
లెఱుఁగకజ్ఞానమనునూతనీఁది పైకిఁ
దీయుభగవంతుఁడను మాట దెలియకండె
సమసిపోవుట చదువులోపమునఁ గాదె॥ 12

గీ॥ పుట్టిరే బొడ్డునన్ మణి పెట్టికొనుచుఁ
బురుషులట్లాడువారలు పుట్టలేదె
చదువుపతికేని సహజమై సతికిఁ గాదె
వారుమాత్రము నరజాతివారు గారె॥ 13

గీ॥ విద్యయన జ్ఞానమేకద విద్య లేమిఁ
బశువులేకద విద్యకుఁ బడఁతులేమి
నోచరే నేర్చుకొనుటకు నోరులేదె
కానఁ జదివింపుఁడీ స్త్రీలఁ గరుణతోడ॥ 14

గీ॥ విద్య నేర్చిన వనితలు విభునిమనముఁ
దెలిసివర్తింతు రతనియాజ్ఞలకు నొదిగి
యుందురదిగాక జంతువులందుఁ గరుణ
గలిగియుందురు జ్ఞానంబుగలిగియునికి॥ 15

12, మానుషీజన్మకు = ఆడుపుట్టుక. అజ్ఞానమనునూతన్ = తెలియకపోవుటయను నూతిలో, సమసిపోవుట = చచ్చిపోవుట. 13. పుట్టిరే = పుట్టినారా? నరునకు = మనుష్యునకు, సహజము = తోడఁబుట్టినది, సతికి = ఆడుదానికి. 14. లేమిన్ = లేకపోవుటచే, పశువులు = మృగములు, కరుణతోడన్ = దయతో, 15. వనితలు = స్త్రీలు, విభునిమనము = మగనిమనస్సు, ఆజ్ఞలకు = శిక్షలకు, కలిగియునికిన్ = కలిగియుండుటచే.

గీ॥ చదువు నేర్చిన వనిత సంసారమీఁది
కొమను దనయంత నేమియుఁ గొఱఁత లేక
కష్టపడి తెచ్చు మగవాఁడు కష్టములను
మఱవఁగరిగించు మనసు సంభాషణమున॥ 16

గీ॥ నీతికి నిబుట్టినిల్లగు నిఖిలధర్మ
ములకు సాధనమగు దానమునకు వెనుకఁ
దీయకుండును దయకునుద్దీపకమగుఁ
జదువుకొనినట్టి భామినీజనము దలఁప॥ 17

గీ॥ ఇంటఁ దమ చిన్నపిల్లల కెలమిఁ జదువు
నేర్పుదురు దైవభక్తియు నీతి గలిగి
తీరు వేళలఁ గూర్చుండి దేనినైనఁ
జదువుకొనుదురు చిత్తంబు సంతసింప॥ 18

మాతృభక్తి.

గీ॥ తొమ్మిది నెలలు మోసి భారమ్ముగాఁగ
గర్భమున సూతివేదనఁ గష్టపడుచుఁ
గని పునర్జన్మమెత్తిన కరణి నుండు
తల్లి నతిభక్తితో మదిఁ దలఁపవలయు॥ 19

16. కొఱఁత=లోపము, కష్టములను=దుఃఖములను, సంభాషణమునన్=మాటలాడుటచే. 17. నిఖిలధర్మములకు=అన్నిధర్మములకు, ఉద్దీపకము=ప్రకాశింపఁజేయునది, భామినీజనము=ఆడువారు. 18. ఎలమిన్=ప్రేమతో, చిత్తంబు=మనస్సు, సంతసింపన్=ఆనందించునట్లు. 19 భారమ్ము=బరువు, గర్భము=కడుపు, సూతివేదనన్=కనునట్టికష్టముచే, పునర్జన్మము=తిరిగి పుట్టుక.

గీ॥ బోరగిలఁబడు నెపుడునవ్వును బారలును
బాకు నడచును బఱుగెత్తుఁ బలుక నేర్చు
ననుచు మనకభివృద్ధి నే యరయుచుండు
తల్లికంటెను దేవత తలఁప లేదు॥ 20

గీ॥ ఆవుపాలెన్ని పోసిన నగ్ని యాజ్య
మట్లు హరియించు తనయుదరాగ్నిఁ బాలు
గుడిపి తగ్గించి నిద్రపోఁగొట్టునట్టి
తల్లినతిభక్తితో మదిఁ దలఁపవలయు॥ 21

గీ॥ పాకుచుండెడుతఱి భూమిపైని దప్పు
టడుగులిడు నెడ మాటలనాడునపుడు
తన్నుఁ గౌఁగిటఁ జేర్చి సంతసముతోడ
ముద్దులిడి పెంచుతల్లికి మ్రొక్కవలయు॥ 22

గీ॥ ముట్టుకొనుటకు భయమును బుట్టఁజేయు
పసితనంబున నుండినబాల నెన్ని
యెన్ని బాములఁ బడి పెంచె నెవ్వఁడెఱుఁగుఁ
దల్లికష్టంబు తల్లికే తెల్లమగును॥ 23

ఆ॥ ఓర్వలేని వారలుండినఁ బోరుగున
కెప్పుడేగనీక యింటనుంచి

---

20 అభివృద్ధిన్ = పెంపును, ఆయుస్సు = ఆయుర్దాయము, ఆజ్యము = నేయి, ఉదరాగ్నిన్ = కడుపుచిచ్చును. అతిభక్తి = మిక్కిలిస్నేహముతో, 22 ఇడునెడన్ = పెట్టుసమయమందు, కౌఁగిటన్ = భుజములమధ్యమందు. 23 పసితనంబునన్ = చిన్నతనమందు, ఎన్ని బాములన్ = ఎన్ని కష్టములను, తెల్లము = స్పష్టము,

కొనుచు నంగరక్షలను జేయుచుండెడు
తల్లి భక్తితోడఁ దలఁపవలయు॥ 24

గీ॥ నీళ్ళువోసిచుక్క నెమ్మొగమ్మున దిద్ది
కండ్లఁబెట్టి కాటుకయునుజిక్కు
వడినపాపిడి విడఁబఱచితినంగనే
దేనిఁబెట్టు తల్లి కెఱగవలయు॥ 25

గీ॥ అత్తయింటికి నేగినయపుడు పనులు
సేయకయతప్పదిపుడేల చేయుటయని
యచ్చటిదిపెట్టు మిచ్చటననుచుఁజెప్ప
రానితల్లిని భక్తితోఁ గానవలయు॥ 26

గీ॥ పండుగయటంచు నిలువకనుండు మధుప
దార్థములఁజేసి యెప్పుడు తడవుకొనక
వచ్చుపండుగ వఱకునువానిఁగూర్మిఁ
బెట్టుతల్లికి సరివారుపృథివిలేరు॥ 27

గీ॥ చిన్నఁదనమును నదిదరిఁజేర నావ
గడియగడియకు వచ్చురోగములకౌష
ధంబు సర్వమునోర్వంగ ధాత్రి కన్న
తల్లియామెనువర్ణింప ధాతతగునె॥ 28

---

24 ఓర్వలేనివారలు = సహించలేనివారు, ఏగనీక = వెళ్ళనీయక, అంగరక్షలను = శరీరసంరక్షణములను, 25 నెమ్మొగమ్మునన్ = ముద్దుమొగమునందు, పాపిడి = కేశమధ్యము, ఎఱగవలయునన్ = నమస్కరింపవలయును, 26 అచ్చటిది = అక్కడనుండువస్తువు, కానవలయున్ = చూడవలయును, 27 మధుపదార్థములను = తియ్యనివస్తులను, కూర్మిన్ = ప్రేమతో సరివారు = సమానులు, పృథివిన్ = భూమిలో, 28 నదిదరిన్ = ఏటియొద్దను, నావ = పడవ, ధాత్రి = పుడమివర్ణింపన్ = పొగడఁగా, ధాత = బ్రహ్మ.

గీ॥ తెలివిలేనట్టివారలు దేవతయని
వేఱె కలదందురదిచూడ వెఱ్ఱితనము
ఎల్లవేదంబులును జెప్పఁ దల్లికంటె
వేఱెదేవత లేదని వేయినోళ్ల॥ 29

గీ॥ మాటలాడుచునుండెడు నాఁటనుండి
నిజవచంబులుపలుకఁగాట నేర్పుచుండి
నడకవచ్చుచునుండెడు నాఁటనుండి
మంచినడతను నేర్పెడు మాత మాత॥ 30

గీ॥ పుత్రి యెప్పుడు నాయింటఁ బుట్టుదాని
మొగమునరయుదు నెప్పుడు ముద్దుపెట్టి
కొనుదు ననిచాలఁ దపియించి కనియుఁ గష్ట
పడుచుఁ బెంచినతండ్రి దైవంబుమనకు॥ 31

గీ॥ కాళ్లగజ్జెలు మ్రోయంగ ఘలుఘలుమని
తప్పటడుగులు పెట్టెడుతనయఁ జూచి
తనివి దీరంగఁ గౌఁగిటఁ దార్చునట్టి
తండ్రినే దైవమని నమ్మఁదగును జుమ్మి॥ 32

గీ॥ ఏమికోరిన నద్దాని నిచ్చి తనకు
నేవిధంబైన కొఱంత రానీయకుండ
నెప్పుడును దన్నుఁ గంటికి ఱెప్పవోలెఁ
గాచుతండ్రిని భక్తితోఁ గాంచవలయు॥ 33

---

29 అది=ఆసంగతి, దేవత=దేవి, 30 నిజవచంబులు=నిజమైనమాటలు 31 పుత్రి=కూతురు, అరయుదున్=చూచెదను, 32 తనివి=తృప్తి, తార్చునట్టి=చేర్చునట్టి, 33 అద్దానిన్=ఆవస్తువును, కొఱంత=లోపము, కాచుతండ్రిని=కాపాడుజనకుని,

గీ॥ తనకునైదేండ్లు వచ్చినతఱిని బాఠ
శాలకుం బంపిచదివించి సకలధర్మ
ములను నేర్పించి చదివినకొలఁది సంత
సంబునొందెడు తండ్రి దైవంబుగాదె॥ 34

గీ॥ తనకుఁబెండిలి సేయంగఁ దలఁచిమంచి
యల్లుఁడెక్కడ దొరకునోయనుచుఁదల్ల
డిల్లి పెక్కండ్రవరులను నెల్లయూళ్లు
లందుఁజూచుచుఁ దుదకొక్కయతని వెదకి॥ 35

గీ॥ కులముమంచిది చదువునుగలదుచిన్నఁ
దనము చక్కనిరూపంబు ధనముగలుగు
ననితలంచుచు బంధులయాజ్ఞ వడసి
పిల్లసుఖపడు ననుచును బ్రీతితోడ॥ 36

గీ॥ ధర్మవిహితంపుశుభముహూర్తంబునందు
నుభయలోకంబులం గీర్తినొందఁదలఁచి
తన్నునాతనిచేతిలో దారవోయు
తండ్రినేదైవమనినమ్మఁదగునుజుమ్మి॥ 37

గీ॥ అమ్మ! పాడుముపాట పద్యంబుచదువు
మనుచుఁజదివించి చెవులార వినుచునమృత

---

34 సకల ధర్మములను=ఎల్ల న్యాయము లను, దైవంబు=దేవుఁడు. 35 పెండిలి=వివాహము, తల్లడిల్లి=పరితపించి, ఊళులందున్=గ్రామములందు, తుదకున్=చిట్టచివరకు, 36 కులము=వంశము, బంధులయాజ్ఞ=చుట్టముల సెలవు, ప్రీతితోడన్=అనురాగముతో 37 ధర్మవిహి......ర్తంబునందున్=శాస్త్రమందుఁ జెప్పఁబడిన మంచివేళను, ఉభయలోకంబులన్=రెండులోకములందు, కీర్తిన్=యశస్సును,

మపుడు త్రాగినరీతిగా నాత్మసంత
సంబు నొందెడు తండ్రి రక్షకుఁడుగాఁడె॥ 38

గీ॥ పిల్లకించుక మేనున వేఁడిపుట్టె
ననుచు మందిచ్చి కుదిరెడునంతవఱకు
నిదుర నన్నంబు నెఱుఁగక బెదరుచుండు
తండ్రికిన్ దైవమునకు భేదంబు గలదె॥ 39

గీ॥ తన్నుఁ గని పెంచి బుద్ధివిద్యలను జెప్పి
పెండ్లి గావించి సుతునిఁగాఁ బ్రీతిఁ జూచి
యత్త వారిగృహంబున కనుపఁగ రుణ
రసముగను తండ్రి ఋణముఁ దీర్పంగఁ దరమె॥ 40

సోదరుల యెడ భక్త్యనురాగములు.

గీ॥ తమ్ములన్నలు గలుగుట తనదు పెండ్లి
కగు నిషేధంబు లేకుంట యయ్యె నట్టి
వారి యెడ ననురాగంబు భక్తిఁ బొసఁగ
బాలచూచుచు నుండంగవలయుఁ జుమ్మి॥ 41

గీ॥ తండ్రి తరువాతఁ దండ్రియంతటి దయాళుఁ
డనఁగఁ దగు నన్న తనకేమియును గొఱంత
చెందరానీక రక్షణసేయు నతనిఁ
దరుణి కడు భక్తితోఁ సుదిఁ దలఁపవలయు॥ 42

---

38 అమృతము=సుధ, ఆత్మన్=మనస్సులో, రక్షకుఁడు=కాపాడువాఁడు. 39 ఇంచుక=కొంచెము, మేనునన్=దేహమందు, 40 బుద్ధివిద్యలను=జ్ఞానమును, జదువును, సుతునిఁగాన్=కొడుకుగా, కరుణరసము=విచారమును, ఋణము=అప్పు, 41 నిషేధంబు=తప్పు, పొసఁగన్=ఒప్పునట్లు, 42 దయాళుఁడు=దయగలవాఁడు, తగునన్న=తగునట్టిసోదరుఁడు, రక్షణసేయున్=కాపాడును.

గీ॥ భ్రాతలుం దమకెంతగా భాగ్యమబ్బ
నంతయును రాగమునఁ దన్ను నరయుచుండు
రట్లు గావున నాఁడుది యన్నలందుఁ
దమ్ములందును బ్రేమతోఁ దరలవలయు॥ 43

గీ॥ తోఁడఁబుట్టువులను జెంద నాఁడఁబోక
కలసి మెలసి ప్రవర్తింపవలయు నెప్పుడు
పథికులకు నీడపోలికఁ బరగుఁ దోడు
తోడు నీడయె యనునట్టి పాడి వినమె॥ 44

గీ॥ ఎందఱైనను జెలికత్తె లెందఱైన
బంధుగులు నక్కసెల్లెండ్రపాటి గారు
కలరు బంధుగు లెల్లచోట్లను గాని
తోఁడఁబుట్టినవారట్లు చూడ రారు॥ 45

గీ॥ ఒక్క కడుపున జనియించి యొకతెపాలు
ద్రావి యోర్తుకచేఁ బెంపుఁ దగిలి యొక్క
కంచమునఁ గూడు గుడిచి యైక్యంబువడయు
సోదరుల ప్రేమకుం దరి చూడ లేదు॥ 46

---

43 భ్రాతలు=అన్నదమ్ములు, భాగ్యము=సంపత్తు, తరలవలయున్=నడుచుకొనవలెను, 44 తోఁడఁబుట్టువులను=అక్కసెల్లెండ్రను, పథికులకున్=బాటసారులకు, తోఁడు=సహాయము, పాడి=న్యాయము, 45 బంధుగులు=చుట్టములు, 46 జనియించి=పుట్టి, త్రావి=త్రాగి, ఓర్తుకచేన్=ఒక్కతల్లిచే, ఐక్యంబు=ఒక్కటియగునట్టి ప్రేమను, దరి=అంతము, పెంపు=వృద్ధిని.

గీ॥ ఏటికొకసారి పుట్టినయింటి కేగు
దెంచిమనసారఁ గౌఁగిలి దీర్చికొనుచు
వెళ్లువరకాత్మసంగతి వెడలఁబోసి
కొనెడుతోఁబుట్టువులప్రేమ ఘనముగాదె॥ 47

గీ॥ ఒకతె సిరిసంపదలకు మహోత్సవంబు
వడయునొక్కతె యొకతె లోపములకొకతె
కుందుమనమున నహహా యీగుణములెల్ల
వారికేచెల్లెడున్ బెఱవారికగునె॥

గీ॥ వినుఁడు రెండవతరగతి పిల్లలార !
భక్తితో మీరు గురువుల పల్కులువిని
చదువుఁడీనీతిపద్యముల్ సదమలమతిఁ
దెలివి, వినయంబు విద్యయుఁ దేజరిల్ల॥ 49

గీ॥ చదువులేమిని నష్టంబు చదువువలన
ఫలము మాతాపితలభక్తి భ్రాతృభక్తి
సోదరీప్రేమయునుగల సుదతినీతి
వ్రాసె మల్లాది సూర్యనారాయణకవి॥ 50

---

47 ఏటికిన్ = సంవత్సరమునకు, ఏగుదెంచి = వచ్చి, మనసారన్ = తనివిదీర, ఆత్మసంగతి = తమవృత్తాంతములను, వెడలఁబోసికొనెడు = చెప్పుకొనునట్టి, ఘనము = గొప్పది, 48 మహోత్సవంబు = గొప్పసంతోషము, పడయున్ = పొందును, కుందుఁ = విచారించును, పెఱవారికిఁ = ఇతరులకు, 49 సదమలమతిఁ = నిర్మలమైనబుద్ధితో, వినయంబు = అణఁకువ, తేజరిల్లుఁ = ప్రకాశించును 50 సోదరీప్రేమ = తోఁబుట్టువులయందు ననురాగము, సుదతినీతి = స్త్రీనీతి.

శ్రీమత్పరదేవతాయైనమః.

స్త్రీ ధర్మబోధిని.

3 వ తరగతి పద్యములు.

పతిభక్తి.

క॥ పతియేగురుఁడును దైవము
పతియేకాపాడువాఁడు పతియేగతియాఁ
బతియేసర్వంబునునగుఁ
బతియేముదమిచ్చువాఁడు పడఁతుల కిలలోన్॥ 1

గీ॥ మగువకెందఱుబంధువుల్ మగనికంటెఁ
జూడఁదరువాతివారలు సుమ్మిభర్త
యనఁగఁబోషించువాఁడనియర్థము మదిఁ
దలఁచియాతని సేవింపవలయుఁజుమ్మి॥ 2

గీ॥ కలిమిగలవాఁడు సొగసునుగలుగువాఁడు
లేనివాఁడును సొగసును లేనివాఁడు
నైననాతనిభక్తితో నరయుచుండు
వనిత యశమొందుఁ దా నిహపరములందు॥ 3

---

1 పతి=మగఁడు, గతి=దిక్కు, సర్వంబును=అంతయును, ముదము=ఆనందము, ఇలలోన్=భూమిలో, 2 మగువకున్=ఆడుదానికి, సేవింపవలయున్=కొలువవలెను, 3 కలిమి=సిరి, సొగసు=చక్కఁదనము, ఇహపరములందున్=ఈలోకమునందు స్వర్గలోకమందు.

గీ॥ సుగుణమును బతిభక్తియు సుందరులకుఁ
జక్కఁదనమును ధనమును సర్వభూష
ణములునగు నవ్వి గలిగిన నాతియనఁగ
దైవమనఁగను లేదు భేదంబుదలఁప॥ 4

గీ॥ పతికి నెదురాడకెప్పుడు నతఁడు సెప్ప
పనులు వేవేగఁ జేయుచు వలయునప్పు
డన్నపానంబులొసఁగుచు నతనియందు
భక్తి గలిగినపడతికి ముక్తి లేదె॥ 5

గీ॥ భర్తకొకవేళఁ గోపము వచ్చెనేనిఁ
దానుగినుక వహింపఁగఁదగదు పరులఁ
బరుసపుంబల్కు లెప్పుడుపలుకఁదగదు
పొరుగుటిండ్లకుఁబలుమాఱు పోవఁదగదు॥ 6

గీ॥ భర్త దగ్గఱనుండినప్పటికి నొరుని
మొగముఁగనుగొని వచియింపఁదగదు గాని
మగఁడు పొరుగూరికేగు సమయమునందు
వచ్చు పెద్దలఁ బూజింపవలయుఁజుండి॥ 7

---

4 సుగుణము=మంచిగుణము, సుందరులకున్=స్త్రీలకు, సర్వభూషణములు=అన్ని యలంకారములు, నాతి=స్త్రీ, 5 ఎదురాడక=మాఱుపలుకక, వేవేగన్=త్వరగా, అన్నపానంబులు=భోజనము నీరును, ఒసఁగుచున్=ఇచ్చుచు, ముక్తి=మోక్షము. 6 కినుక=కోపము, పరులన్=ఇతరులను, పరుసపుం బల్కులు=కఠినపు మాటలు, పొరుగుటిండ్లకున్=దగ్గరనుండుగృహములకు, పలుమాఱు=పెక్కుసార్లు, 7 ఒరుని మొగము=ఇతరునిముఖము, వచియింపఁదగదు=పలుకఁగూడదు, ఏగుసమయమునందు=వెళ్లునప్పుడు.

గీ॥ ఎంతకోపంబు మగనికి హెచ్చియున్న
నంతయోరుపువలయును గాంతలకును
మగువలకు సౌఖ్యసాధన మార్గమిందు
వెదకఁగా నోర్పుకంటెను వేఱులేదు॥ 8

గీ॥ మగఁడు తా నెంతప్రీతితో మగువఁజూచు
నువిద తానంత భయభక్తులొప్ప మగని
సరయవలయును జనవిచ్చెననుచు నెత్తి
నెక్కఁగూడదు చెడుదాన నిహపరములు॥ 9

గీ॥ కర్జములు సేయునప్పుడు కార్యములను
దలఁచునెడఁ గష్టసుఖములు గలుగునపుడు
భర్తకనుగుణముగనుండ వలయుఁబడతి
భార్యయర్ధాంగియనుమాట పాడిగాఁగ॥ 10

కలిమి.

గీ॥ కలిమిగలకాలమందును గర్వపడక
దీనులగు చుట్టములను నిందింపకుండి
బీదలందును దయగల్గి ప్రీతితోడఁ
గనుచునుండెడు పడఁతి గీర్తి నివహించు॥ 11

---

8 ఓరుపు = శాంతము, సౌఖ్య...ర్గము = సుఖమునకు హేతువైన త్రోవ, ఇందుఁ = ఈలోకమందు. 9 ఉవిద = స్త్రీ, చనవు = అనురాగము, నెత్తిన్ = తలను, దానన్ = అందుచే, 10 కర్జములు = పనులు, తలఁచునెడన్ = ఆలోచించునప్పుడు, అనుగుణముగన్ = తగునట్లుగా, అర్ధాంగి = సగముశరీరముగలది, పాడి = న్యాయము, 11 గర్వపడక = త్రుళ్లిపడక, దీనులు = దరిద్రులు, నిందింపక = దూషింపక, బీదలు = దరిద్రులు, వహించుట = పొందుట.

గీ॥ కలిమి శాశ్వతమైయుండఁ గలదటంచు
గర్వపడకుమీ యదియుండు కాలమందె
దానధర్మములను జేయఁదలఁపవలయు
దీపముండెడి యెడ నిల్లుదీర్చురీతి॥ 12

క॥ సిరి తనకబ్బినయెడ సతి
పరవనితల నిందసేయఁ బొల్పడక యనా
దరణముసేయక యేకో
దరలవలెన్ జూడవలె నుదారమనసుచేన్॥ 13

గీ॥ కరతలంబుననుండు పాదరసమువలెఁ
జలనమొందుచునుండును గలిమిగాన
నదియె శాశ్వతమనక నెమ్మదివహింప
వలయు నెప్పుడు నీరలు వనితలార! 14

గీ॥ కలిమికిని రెండుతోవలు గలవు తాను
గడుపునిండఁగఁ దినుటయుఁ గలుగుకొలఁది
లేనివారికిఁ బెట్టుట లేనియెడలఁ
గలిమియుండిన లేమియె కాంతలార॥ 15

---

12 శాశ్వతము = ఎల్లప్పుడు నుండునది. తా॥ దీపమున్నప్పుడే యిల్లుచక్కఁబెట్టికొన్నట్లుగా, సిరియున్నప్పుడే ధర్మముచేయవలెను, 13 అబ్బినయెడన్ = కలిగినప్పుడు, పొల్పడక = ఇష్టపడక, అనాదరణము = చులకనసేయక, ఏకోదరలవలెన్ = ఒక్కకడుపునఁబుట్టినవారివలె, ఉదారమనసుచేన్ = గొప్పమనస్సుచే, 14 కరతలంబునన్ = అరచేతిలో, చలనము = కదలిక, నెమ్మది = మంచిమనస్సు, 15 కలుగుకొలఁదిని = ఉన్నంతలో, లేనివారికి = దరిద్రులకు.

గీ॥ ధనమదంబున మత్తతఁ దాకిభర్తృ
సేవమఱువంగ రాదిక సిరినొసంగు
దేవునెడభక్తి విడనాడఁగావలవదు
పడఁతులట్లైనఁ గీర్తినిబడయఁగలరు॥ 16

ఆ॥ మనకుధనముగలిగె ననుచును మగనికి
సలుపఁగఁ దగినయుపచారములను
సేవకులకుఁ జెప్పఁగావలవదు తామె
స్వయముగా నొనర్ప వలయుఁజుండి॥ 17

ఆ॥ కలిమి మెఱుపుఁదీగె కరణినుండునుదాని
కొఱకు సంతసంబు గూడదది న
శించు కాలమందుఁ జింతయుఁగూడదు
బ్రతుకు బండికల్లువంటిది గద॥ 18

ఆ॥ అనుచుఁదలఁచి మీరలంగనలార మీ
పనులయందసడ్డపడకుఁడేమి
కాలమొక్క రీతిగానుండదోడల
బండ్లు నోడలవ్విబండ్లవచ్చు॥ 19

16 ధనమదంబునన్=ధనముగలదనుగర్వముచే, తాకి=పొంది, భర్తృసేవ=మగని కొలువు, విడనాడఁగా=విడిచి పెట్టఁగా, వలవదు=తగదు. 17 సలుపఁగద......ములను=చేయదగిన సేవలను, సేవకులకున్=నౌకరులకు, ఒనర్పవలయున్=చేయవలయును, 18 నశించుకాలమందున్=పోయినప్పుడు, చింత=దుఃఖము, తా॥ బండిచక్రము మీఁదిభాగము క్రిందకు, క్రిందిభాగముమీఁదకు వచ్చినట్లుబ్రతుకు, ఒకప్పుడు మంచియవస్థను, ఒకప్పుడుచెడ్డయవస్థనుబొందును. 19 అంగనలార!=కాంతలారా!, అసడ్డ=అశ్రద్ధ, తా॥పడవలుబండ్లమీఁదను, బండ్లుపడవలమీఁదను బోవునట్లుగా, ధనవంతులు, దరిద్రులుగా దరిద్రులు ధనవంతులుగా కాలమననుసరించియగుదురు.

ఆ॥ ధనముపూర్వపుణ్యమునఁ గల్గెననియెంచి
పుణ్యకార్యములను బొసఁగఁజేసి
కాంతభక్తివ్రతముగా నెంచియుండుఁడీ
కాంతలార! కీర్తిగలుగు మీకు॥ 20

లేమి.

గీ॥ లేమి యదిచూడఁగా దరిలేనిజలధి
కండ్లఁగప్పెడు తుదలేని కటికచీఁక
టియును నారనికార్చిచ్చు వ్యయములేని
పాపపుంజంబు గాదెయో పడఁతులార!॥ 21

గీ॥ ఱొమ్ములోపలనాటుబాణమ్ము విడక
యుండెడుపిశాచి నదిమధ్యనుండునావ
యాఁకటికిఁబుట్టినిల్లసత్యములకునికి
పట్టు దానికిసరిలేదు వనితలార॥ 22

గీ॥ దానిఁగడపంగఁ బతియందు దైవమందు
భక్తియేతక్క వేఱొక్కవలనులేదు
వారినెల్లెడ సేవించు వనితనెప్పుడు
లేమి యనునది బాధింపలేదు నిజము॥ 23

20 పుణ్యకార్యములను=మంచిపనులను, కాంతభక్తి=పతిభక్తి, వ్రతము=నోము. 21. లేమి=దారిద్ర్యము, దరి...జలధి=అంతములేనిసముద్రమువంటిది, తుద...చీకటి=అంతములేనిగొప్పచీకటివంటిది, ఆరనికార్చిచ్చు=ఆరిపోవనియడవినిప్పువంటిది, వ్యయములేని పాపపుంజంబు=నాశనములేనిపాపమువంటిది. 22 బాణమ్ము=[illegible], పిశాచి=దయ్యము, నదిను...నావ=ఏటిలోనున్నపడవవంటిది, అసత్యములకు=కల్లలకు, ఉనికిపట్టు=చోటు, 23 వలను=ఉపాయము.

గీ॥ ధనముఁ గోరుట సహజంబు వనితలకును
గాన ధనవంతుఁడగుభర్త గారవించుఁ
గాంత, యిదిచూడఁ బతిభక్తి గాదు లేమి
యందె పడఁతికిఁ బతిభక్తి యర్హమగును. 24

గీ॥ కలిమి లేములు గతజన్మ కర్మఫలము
లనుచుఁ దలఁచి మగనిలోపమనక యతఁడు
కష్టపడి తెచ్చుదానితోఁ గాలముగడ
పెడుపతివ్రత నేమి చేసెడును లేమి॥ 25

గీ॥ భర్త దారిద్ర్యవంతుఁడై పరగినపుడు
నగల కాతని బాధింపఁ దగదు తలఁప
నెల్లభూషణములకంటె నెక్కుడగును
జుమ్మి పతిభక్తియనుభూషణమ్ము సతికి॥ 26

గీ॥ చంద్రమతియును దమయంతి సాధ్వియైన
ద్రౌపదియు లేమివచ్చినతటినిఁ బతుల
తోడఁగష్టములంబడి తుదకుఁగలిమిఁ
బడసిరని వింటిమేకద? పడఁతులార॥ 27

గీ॥ కాన నవ్వారి సుగుణంబు గాంచిమీరు
లేమివచ్చినదని చింతలేకయుండి

---

24 సహజంబు=సైజము, గారవించుఁ=గౌరవించును, అర్హము=తగినది, 25 గత...ఫలములు=క్రిందటిజన్మమందు చేసినపనులయొక్కలాభములు, 26 దారిద్ర్యవంతుఁడు=లేనివాఁడు, బాధింపఁదగదు=వేచఁగూడదు, భూషణము=అలంకారము, 27 సాధ్వి=పతివ్రత, పడసిరి=పొందిరి, 28 భాగ్యము=ఐశ్వర్యము, సుగుణంబు=మంచిగుణము.

భర్త కెప్పుడు నెమరుగాఁ బల్కక తని
భక్తిఁ జూడుఁడు దానిచే భాగ్యమబ్బు॥ 28

గీ॥ కలిమి లేనట్టియెడ బంధువులగృహంబుఁ
జేరఁగూడదు పతివీడి నారులార!
కలియొ గంజియొ యొకపూటఁ గలిగినంత
తాగి యింట నేయుండుట ధర్మమగును॥ 29

గీ॥ నారు వోసినయాతఁడు నీరువోయ
కుండునా? చీమజీవించు చుండ లేదె
లేమిమాత్రము శాశ్వత మేమి? కీర్తి
శాశ్వతముగానఁ బతిభక్తి సల్పుఁడెపుడు॥ 30

దైవభక్తి.

గీ॥ ఎవఁడు పుట్టించు లోకంబు నెవఁడు పెంచు
నెవఁడు నశియింపఁజేయు మహేశు నతని
మొదలు తుదలేనివానిని సదమలమతి
భజనసేయుచునుండుఁడీ పడఁతులార? ॥ 31

గీ॥ కష్టకాలంబునందును గాంతలార!
రామ! రామా! ముకుంద! నారాయణా! హ
రీ! యటంచును స్మరణముసేయ నొక్క
మాఱు కష్టంబు నాటదు మనసులోన॥ 32

---

29 గృహంబు = ఇల్లు, వీడి = విడిచి, ధర్మము = పాడి, 30 తా॥ పుట్టించినవాఁడు తిండిపెట్టక చంపునా? చంపఁడు. లేమిమాత్ర మెల్లప్పుడు నుండునా? ఉండదు. కీర్తి యొక్కటి, శాశ్వతము, దానికిఁబ్రయత్నింపుఁడు. 31 మహేశుఁ = ఈశ్వరుని, సదమలమతిఁ = నిర్మలమైనబుద్ధితో. 32 కష్టకాలము = ఆపత్కాలము, స్మరణము = ధ్యానము.

గీ॥ తల్లిగర్భంబులోపల నెల్లయవయ
వంబులంగల్గి భూమిపైఁ బడియుఁ బెఱిఁగి
జ్ఞానముంగల్గియుంటి మెవ్వానికరుణ
వాని భజియింపవలయును వనితలార. ॥ 33

గీ॥ కదలలేనివి మెసరంగఁగలవి పాకఁ
గలవి పఱగెత్తునవి యెన్నికలవు జంతు
వులును వానికి మనకేమి కలదు భేద
మొక్క జ్ఞానంబె తక్క నోయువిదలార॥ 34

గీ॥ కాన జన్మంబువ్యర్థంబుగా నొనర్ప
కట్టిజ్ఞానంబు మనకిచ్చు నామహేశు
కథలనుడువుచుఁ గాలంబుగడపుఁ డట్లు
గానిచోఁ బశువులముగాఁ గామె మనము॥ 35

గీ॥ ధరణినెవ్వఁడు పెక్కువిధంబులయిన
జంతుజాతులఁగల్పించి సర్వమునకుఁ
దగిన యాహారములకు నాధారములను
జేసె నాసర్వశక్తుని సేవఁగొనుఁడు॥ 36

---

33 అవయవంబులన్ = కాళ్ళుచేతులు మొదలగు నింద్రియములను, ఎవ్వానికరుణన్ = ఎవ్వనిదయచే, 34 జ్ఞానంబు = ఎఱుక, తక్కన్ = విడిచి, 35 వ్యర్థంబుగాన్ = ప్రయోజనములేనిదానినిగా, కథలన్ = చరిత్రలను, నుడువుచున్ = చెప్పుచు, 36 ధరణిన్ = భూమియందు, ఆహారములకున్ = భోజనములకు, ఆధారములను = ఏర్పాటులను, సర్వశక్తుని సేవన్ = అన్నిసామర్థ్యములుగలదేవుని సేవ, కొనుఁడు = గ్రహింపుఁడు.

గీ॥ భూమి యగ్నియు నాకాశమును జలంబు
గాలియును దైవమునకు నాకారములగు
నెల్లజంతువులకులోన నిమిడియుండు
నతఁడు వానికి వేఱైన యదియలేదు॥ 37

గీ॥ ఇంటనుయ్యెలలోనుండు చంటిబిడ్డ
నూరవెదకినరీతిగా నువిదలార!
మనమునంబుననుండు దేవుని భ్రమించి
వెదకుచుంటిమి యెల్లెడ వెఱ్ఱిచేత॥ 38

గీ॥ సముఁడుగానుండు నెవ్వఁడు సర్వమందు
నెవనికిని భక్తులమనంబె యిల్లెవండు
దీనబంధుఁడటంచుఁ గీర్తినివహించె
వాని మఱువకుఁడెప్పుడు వనితలార!॥ 39

గీ॥ ఎవని నెవ్వరెఱుంగరో యెవ్వఁడెల్ల
వారినెఱుఁగునో యెవనికి మారులేదో
యెవఁడు ప్రళయంబునందొక్కఁడే వెలుఁగు
నతనిఁ బరమేశుఁ దలఁపుఁడీ యబలలార!॥ 40

---

37 అగ్ని=నిప్పు, ఆకాశము=ఆకసము (బయలు,) జలంబు=నీరు, ఆకారములు=రూపములు, ఇమిడియుండును=ఇణఁగియుండును, 38 ఊర=గ్రామమునందు, భ్రమించి=భ్రాంతినంది, ఎల్లెడల=అన్నిచోట్ల. 39 సముడు=సమానుఁడు, దీనబంధుఁడు=దిక్కులేనివారికి, చుట్టము. 40 ఈడు=సమానుఁడు, ప్రళయంబునందు=అంతయు నశించుకాలమునందు, పరమేశుని=ఈశ్వరుని, తలఁపుఁడీ=ధ్యానము చేయుఁడీ.

సీ॥ చిన్నబీజమునం దంత చెట్టు పెఱుగు
మహిమ యెట్లుండెనో శిలామధ్యమందు
గప్ప జనియించె నెట్లు గాకప్ప బ్రతుకు
నహహ దైవవిచిత్ర మేమనఁగవచ్చు॥ 41

సీ॥ ఇంటినిం గట్ట గృహకర్త యెట్టులుండు
నట్లె జంగమస్థావరాత్మకమును
సర్వలోకము నిర్మింప సర్వశక్తుఁ
డొక్కఁ డుండంగవలెనని యూహఁ గొనుఁడు॥ 42

సీ॥ ఎన్నిమారులు పుట్టితి మింక నెన్ని
మాఱ్లు పుట్టంగవలయునో మనుజజన్మ
మెత్తినందుల కాజగదీశునందు
భక్తి సల్పుట జూడంగ ఫలముగాదె॥ 43

సీ॥ బాల్య యౌవన వార్ధకావస్థలందు
మరణ మొందెదఁ దప్పదీమాట యెఱిఁగి
ధర్మమార్గంబునన్ బ్రవర్తనము సేయఁ
బలుకవలయును వివేక చిత్తంబుతోడ॥ 44

బీజంబునందుంత = విత్తులోన, మహిమ = శక్తి, శిలామధ్యమందున్ = రాతిలోన. 42 గృహకర్త = ఇల్లుకట్టువాఁడు, జంగ...కము = మనుష్యులు చెట్లు మొదలగునవి గలిగిన, సర్వలోకము = అయిన సమస్తప్రపంచము, నిర్మింపను = చేయుటకు, ఊహ = తలంపు. 43 మనుజజన్మము = నరజన్మము, ఆజగదీశునందున్ = భగవంతునందు ఫలము = ప్రయోజనము. 44 బాల్య...లందున్ = చిన్నతనము జవ్వనము ముసలితనములందు, వివేకచిత్తంబుతో = [illegible].

గురుభక్తి.

గీ॥ చదువుచెప్పెడు గురులందు సంతతంబు
భక్తివిడనాడఁగారాదు బాలికలకుఁ
గన్నజనకునికంటెఁ జానెన్నిరెట్లో
గురుఁడె యధికుఁడటందురు కోవిదులును॥ 45

గీ॥ పాఠశాలలనాతఁడు పాఠములను
జెప్పువేళల శ్రద్ధతోఁ జెవియొసంగి
వినుచుఁ జెప్పినవానిని విసుగులేక
పఠనసేయుచునుండుఁడీ బాలలార! ॥ 46

ఆ॥ కల్లలాడఁబోక గర్వింపఁగారాక
తప్పుసేయఁబోక తరుణులార!
సత్యమాడుఁ డణఁగి సంచరింపుఁడు మంచి
పనులుసేయుఁ డొజ్జపల్కులు విని॥ 47

ఆ॥ విద్యవలన మీకు వినయంబుగల్గును
దానివలన మంచితనము గల్గు
దానభర్తృభక్తి దైవభక్తియుఁ గల్గుఁ
గానఁ జదువుఁ డతని యానవడసి॥ 48

---

45 సంతతంబు = ఎల్లప్పుడు, కోవిదులు = పండితులు. 46 శ్రద్ధతోఁ = ఆసక్తితో, పఠన = వల్లన. 47 కల్లలాడఁబోక = అసత్యమాడక, ఒజ్జ = గురువు. 48 వినయంబు = అణఁకువ, ఆన = సెలవు, పడసి = పొంది. భర్తృభక్తి = మగనియందు భక్తి.

సీ॥ వినుఁడు మూఁడవతరగతి పిల్లలారా!
భక్తితో మీరు గురువుల పల్కులు విని
చదువుఁడీ నీతిపద్యముల్ సదమలమతిఁ
దెలివి పతిభక్తి దైవభక్తియును గలుగ॥ 49

సీ॥ మొదలఁ బతిభక్తి కలిమిలేములయెడ నడ
వడియు సర్వేశ్వరునియందు భక్తి గురువు
లందు భక్తియుఁ గలిగిన యతివనీతి
వ్రాసె మల్లాది సూర్యనారాయణ కవి॥ 50

---

49 సదమలమతిన్ = మంచిబుద్ధిచేన్. 50 తా॥ పతిభక్తి, కలిమిలేముల యందు నడచుకొనువిధము, దేవునియందు, గురువువందు భక్తి, అను నయిదు భాగములచే వ్రాసెను.

శ్రీవిక్టోరియాచక్రవర్తినీచరిత్రము.

4 వ తరగతి బాలికలకుఁ బద్యములు.

వ॥ హిందూదేశము నేలిన చక్రవర్తులలో నెవ్వారు నిట్టిరాజ్యంబు చేయలేదని ప్రజలానందించు నట్లేకచ్ఛత్రంబుగా మన హిందూదేశముఁ బాలించిన శ్రీవిక్టోరియా మహాచక్రవర్తినిని, కెంటుప్రభువుగారికి విక్టోరియా మేరీ లూయిసా ప్రభ్వియందు 1819 వ సంవత్సరము మేయి నెల 24 వ తేదిని తెల్లవారుజామున సూర్యోదయంబగు నట్టియెడ.—

గీ॥ మంచివారినిఁ బ్రోవ దుర్మార్గజనుల
శిక్షణ మొనర్పఁ బుట్టుకఁ జెందినట్టి
దైవమే యన వాని తేజోవిశేష
మొప్ప జన్మించె నానంద మొంద జనులు॥ 1

వ॥ అట్లు పుట్టి నానాట శుక్లపక్ష చంద్రకలఁబోలి పెరిగి యైదేండ్లు వచ్చినది మొదలుగా, నియతకాలంబున నాయా యుపాధ్యాయులయొద్దఁ దల్లి యానతిచొప్పున విద్యాభ్యాసంబు చేయుచు.

వ॥ రాజ్యంబు=ఏలుబడి, ఏకచ్ఛత్రంబుగాన్=ఒక్క గొడుగు కలుగునట్లుగా, సూర్యోదయంబు=ప్రొద్దుపొడుపు. 1 దుర్మార్గజనులన్=చెడ్డవారిని, శిక్షణము=దండనము, ఒనర్పన్=చేయుటకు, తేజోవిశేషము=కాంతియొక్క యతిశయము, జన్మించెన్=పుట్టెను. తా॥ మంచివారిని రక్షించుటకు, చెడ్డవారిని శిక్షించుటకుఁ బుట్టిన భగవంతుఁడో యనునట్లు రాణి యుండెను. వ॥ శుక్లపక్షచంద్రకలఁబోలి=శుక్లపక్షమందలి చంద్రుని రేఖవలెనె, నియతకాలంబునన్=ఏర్పడిన సమయమందు, ఉపాధ్యాయులు=చదువుచెప్పువారు. ఆనతి=ఆజ్ఞ. విద్యాభ్యాసంబు=చదువు నేర్చుకొనుట.

గీ|| గీర్వాణభాషయులాటి నింగ్లీషు నేర్చి
యును లాటినియును జర్మనీయ నెడు నాలు
భాషలను గణితశాస్త్రము పరమధర్మ
శాస్త్రమును గానవిద్యయుం జక్కc నేర్చె|| 2

వ|| ఇట్లు విద్యాభ్యాసంబొనర్చుచుం జిన్నదనంబుననె యధిక వయోరసంబుగాగ వర్తించుచుం బ్రతిదినము తాను బండిలోcగాని నడకనుగాని పురవిహారంబు సలుపుచు నడుమ నడుమ—

గీ|| బొమ్మలం జెక్కికొనుటకై యమ్మయిచ్చు
ధనము నడుదారి పేదలకును నొసంగు
నహహా సుగుణంబు లేమని యనంగవచ్చుc
బుష్పము పుట్టుచు గంధంబుం బొసంగుcగాదె|| 3

వ|| ఇట్లు రాజ్ఞీచిహ్నములం జూపుచుం బెరిగి పండ్రెండేండ్లు వచ్చినతరి నొకనాcడు తనకు రాcబోవు మహారాజ్ఞీస్థానముcగురించి తనతల్లితో నాలోచించిన యుపాధ్యాయురాలు వ్రాసి తాను జదువుకొను పుస్తకములోc బెట్టిన రాజకుటుంబమునొక్క వంశవృక్షముగల కాగితమును దన నియత

---

2 పరమ...శాస్త్రము=మంచి నీతివిద్యను, గానవిద్య=సంగీతము.

వ|| పురవిహారము=నగరమందు సంచారము (ఆనివారు) 3 నడుదారి=త్రోవలో. గంధంబు=పరిమళము, పొసంగుc=ఇచ్చును.

వ|| రాజ్ఞీచిహ్నములు=ఏలికచిన్నెలను, స్థానము=పదవి, ఉపాధ్యాయు=చదువు చెప్పునట్టి యాదుది, రాజకుటుంబము=రాచవంశము, వంశవృక్షము=కులపరంపరలి యుగవాలిక్రమము.

కాలంబునఁ జూచి చదివి యిది యేమని యుపాధ్యాయి
నడిగి తెలిసికొని గర్వపడక యామెతో—

గీ॥ నీవు చెప్పినరీతిగా నీతివిద్య
నభ్యసించెద నడవడియందు నెపుడు
పాడిదప్పను సత్యమే పల్కుచుందు
యోగ్యతను గాంచునటుచుఁ దానూఁది పలికె॥ 4

గీ॥ మఱియుఁ దల్లికి గుర్వికి మాఱుపలుక
కెప్పుడు ననసత్యమాడక యెల్లయెడల
విద్యలఁ నేర్చికొనుచు వివేకమొప్ప
జరపె విక్టోరియా రాణి శైశవదశ॥ 5

వ॥ పిదప 18 సంవత్సరముల ప్రాయమునొందిన యామె తన
తండ్రివంశమునఁ బురుషులు లేకపోవుటచే తానే రాజ్య
భారము వహింప 1838 వ సంవత్సరము జూను నెల 28 వ
తేదీని దివ్యమహోత్సవంబునఁ బట్టాభిషిక్తయై కిరీట
ధారణంబు చేసి రాజ్యంబు నిర్వహించుచు నొకటి రెం
డేండ్లు గడపి వివాహ కౌతూహలయై.

---

4 అభ్యసించెదన్ = నేర్చుకొనెదను, సత్యము = నిజము, యోగ్యత ను = మంచితనమును, ఊది = ఒత్తి. 5 గుర్వికిన్ = చదువుచెప్పుదానికి, మాఱుపలుకక = ఎదురాడక, వివేకము = తెలివి, శైశవదశన్ = చిన్నతనమును. వ॥ పురుషులు = మగవారు, రాజ్యభారము = ప్రభుత్వము యొక్క పనులు, దివ్యమహోత్సవంబునన్ = మంచివేడుకతో, కిరీటధారణంబు = కిరీటము తాల్చుటను, నిర్వహించుచున్ = చేయుచు, వివాహ...లయై = పెండ్లియందు వేడుకకలదియై.

చ॥ తనకును బాల్యమందె మదిఁదాకినవాఁడని విద్యలెల్లనే
ర్చినయతని మనోహరశరీరుని ధీరుని మేనమామకుం
దనయునిఁ బెండ్లిచేసికొన ధార్మికమంత్రిసభాంతరాళమం
దునతనకోర్కి చెప్పి మదితొందరఁ జెందననుజ్ఞఁ జెందియున్॥

వ॥ తరువాత 1840 వ సంవత్సరము పిబ్రవరినెల 10 వ నాఁ డాల్బర్టు నామంబుగల యాప్రభువరుని వారి దేవాలయంబున సమస్త మంత్రిజనమధ్యంబున మహోత్సవంబుతోఁ బెండ్లియాడె.

గీ॥ సర్వదేశంబు నేలెడు సార్వభౌమి
ననెడుగర్వంబు కొంచెమే నాత్మలేక
దైవసాక్షికముగ నేను ధర్మవిభుని
కనుగుణంబుగ నడచెద ననుచుఁ బలికె॥ 7

వ॥ ఇట్లు యథోక్తముగాఁ బెండ్లియయిన పిదప నప్పతివ్రతామణి—

---

6 బాల్యమందున్ = చిన్నఁదనమందు, మనోహరశరీరుని = సొగసైన మేనుగలవానిని, ధార్మిక...రాళమందు = న్యాయము నుజెప్పుమంత్రులసభలో అనుజ్ఞ = అంగీకారము. వ॥ దేవాలయంబునన్ = గుడిలో 7 సార్వభౌమిని = దేశమంతయు నేలుదానను, దైవసాక్షికముగన్ = దేవుఁడుసాక్షిగా, ధర్మవిభునికిన్ = మగనికి, అనుగుణంబుగన్ = తగునట్లు, పతివ్రతామణి = పతివ్రతలలో శ్రేష్ఠురాలు, ఆత్మన్ = మనస్సునందు.

గీ॥ రాజ్యభారంబునొకయెత్తు రమణునందు
భక్తియొకయెత్తు గాఁజూచిపతిని స్వల్ప
కాలమునగౌరవార్హునిఁ గానొనర్చె
దేశమంతెల్లనతనికీర్తియు వెలుంగ॥ 8

గీ॥ రాజ్యతంత్రంబులందైన రాణియతఁడు
సత్యవాది యటంచునిశ్చయమువడసి
యతని యాలోచనంబునే యనుసరించి
పోవుచుండును జనులు సంమోదమొంద॥ 9

గీ॥ అతనిమాటకు నెపు డెదురాడఁబోక
యతని నొకనిముసము విడనాడలేక
యతనిసగమేనురీతిగా నామెయుండె
భార్యయర్థాంగి యనుమాట పాడిగాఁగ॥ 10

గీ॥ తనదుప్రాణంబుదీయంగఁ దలఁచునట్టి
దుష్టబుద్ధులఁ బెక్కండ్ర దూరదేశ
మందునివసింప నియమించె నందునొక్క
దుష్టునైననుజంపంగ నిష్టపడక॥ 11

---

8 రాజ్యభారంబున్=ప్రభుత్వము యొక్క బరువును, రమణునందున్=మగనియందు, స్వల్పకాలమునన్=కొంచెము కాలములో, గౌరవార్హునిఁగాన్=గౌరవింపఁదగినవానినిఁగా, ఒనర్చెన్=చేసెను. 9 రాజ్యతంత్రంబులందున్=రాచపనులయందు, సత్యవాది=నిజముచెప్పువాఁడు, సంమోదము=ఆనందము, 10 అతని...రీతిగా=మగనియొక్క సగముశరీరమువలె, అర్ధాంగి,=సగముశరీరముగలది, 11 దుష్టబుద్ధులన్=చెడుబుద్ధిగలవారిని, నియమించెన్=ఏర్పాటుచేసెను.

గీ॥ సొంపుఁడైతన్నుఁ జంపఁ దుపాకిఁగాల్చి
మరణదండనవిధి నొందుమనుజుఁడొకఁడు
మూర్ఛపడెనని విని జాలిఁ బొందియామె
వానివిడిపించి పరదేశవాసిఁ జేసె॥ 12

గీ॥ సర్వమునరత్నగర్భకు సాటియైన
సుదతి విక్టోరియారాణిసుతులనల్వు
రను కుమార్తెలనైదుగురినిఁ గనె నవ
రత్నములపోలిక మనోహరత్వమొంద॥ 13

గీ॥ రాజ్ఞిననుగర్వమును జెంద రాకపాల
దాదులెందఱునుండినఁ దానెపాల
నిచ్చితనబిడ్డలను బెంచె నెలమితోడ
మనధనాఢ్యులభార్యల మాడ్కిఁగాక॥ 14

గీ॥ పిల్లలను బెంచుటకుఁ దగుఁదల్లియనఁగ
నామెనున్నఁగ వర్ణించి యవలజెప్ప
వలెనులోకంబు నందలి వనితలందు
నామెవలె శాంతసతి యుండినట్టులైన॥ 15

---

12 మరణదండనవిధిన్=ఉరిశిక్షను, మనుజుఁడు=మనుష్యుఁడు, పరదేశవాసిన్=ఇతరదేశమందుండు వానినిఁగా. 13 సర్వమునన్=అన్నిటిలో, రత్నగర్భకున్=భూమికి, సుదతి=మంచిదంతములుగలరాణి, సుతులన్=కొడుకులను, మనోహరత్వము=ఇంపు. 14 ధనాఢ్యులు=ధనముచేగొప్పవారు. 15 అవలన్=పైని, శాంతసతి=ఓర్పుగలపతివ్రత.

గీ॥ రాజ్యకార్యంబులందు నశ్రద్ధపడక
యెంతపనియున్నఁ జేయుచు నంతచదువు
చెప్పువారున్నఁ దీరినయప్పుడెల్ల
విద్య నేర్చుచునుండును బిల్లలకును॥ 16

గీ॥ మహితరాజ్యంబు గలదనిమదము గలిగి
జనులసేమంబునందు నసడ్డవడక
తనకుఁబుట్టిన వారికంటెనుమహాను
రాగమునఁ జూచుచుండెను రాష్ట్రజనుల॥ 17

గీ॥ బీదలకుటీరములకును బ్రేమవెడలి
బాలురకురోగులకుఁ బెద్దవారికాట
వస్తువులనౌషధముల దుప్పటులనిచ్చి
వచ్చుటయె యామె దయకానవాలుసుండీ॥ 18

గీ॥ అల్పధనమున గర్వించు నతివలవలె
నర్థహీనుల గృహముల కరిగి వారిఁ
బలుకరించుట తప్పని తలఁపకామె
యరిగి యవ్వారి సేమంబు నరయుచుండు॥ 19

16 అశ్రద్ధపడక = అలసపడక, చదువుచెప్పువారున్నన్ = గురువులు
నను 17 మహితరాజ్యంబు = గొప్పప్రభుత్వము, మదము = మత్తత, జనుల
సేమంబునందున్ = నరులబాగునందు, మహానురాగమున్ = మిక్కిలిప్రీతితో,
18 కుటీరములకున్ = చిన్నయిండ్లకు, ప్రేమన్ = అనురాగముతో, వెడలి =
వెళ్లి, 19 అర్థ...హీనులకున్ = పేదరాండ్రయిండ్లకు, సేమంబు = క్షేమము
ను.

గీ॥ కష్టమెంతటివారికిఁ గలుగునెడ
పలుకు నిజమనుటకునామె భర్తనాల
గవసుతుఁడు మృతులవుట యుదాహరణము
వీనికంటెను దుఃఖముల్ వేలుగలవె॥ 20

గీ॥ అక్కటా? యామె వైధవ్యమనెడుజలధి
బుత్రశోకంబు ననుసుడి మునిఁగిపోయి
తల్లి మొదలగు నాప్తబాంధవులచావు
లనెడు కెరటంబులంబడి యరిగియరిగి॥ 21

గీ॥ ఎట్టులో ధైర్యమను నావ నెక్కి దరికి
వచ్చి తనదుఃఖములకంటెఁ బ్రజలదుఃఖ
ములకు మిక్కిలి యడలు నా ముదితకంటె
దీనులంగావ వేఱొక్క దేవుఁడగునె॥ 22

గీ॥ బొగ్గుగనిత్రవ్వ నెడఁజచ్చి పోవుజనుల
తల్లులకు భార్యలకును దాఁ దంత్రివార్త
లంపి వేలకొలంది ద్రవ్యంబు నంపు
నామెయే దీన బంధురాలగుట నిజము॥ 23

---

20 మృతులు=చచ్చినవారు, ఔట=అగుట, ఉదాహరణము=దృష్టాంతము, దుఃఖముల్=కష్టములు. 21 వైధవ్య...లధిన్=మగఁడులేకపోవుటయనుసముద్రములో, పుత్రశోకంబు=కుమారుఁడు పోవుటవల్లనదుఃఖము, ఆప్తబాంధవులు=ఇష్టులైనబంధువులయొక్క, అరిగియరిగి=పోయి, పోయి. 22 నావన్=పడవను, దరికిన్=ఒడ్డునకు, అడలునాముదిత=విచారించునట్టియారాణి, దీనులన్=పీడితులను. 23 తంత్రివార్తలు, తీగెజాబులను.

గీ॥ ఇతరధనమున కెప్పు డపేక్షపడని
దనుచుఁ దెల్పెదు నామె యోగ్యత నొకండు
చచ్చునెడ వ్రాసినట్టి లక్షల కొలంది
ధనము త్రికరణశుద్ధి వద్దనినుడువుట॥ 24

గీ॥ తనదు పేరున్న దేశ మంతటను గలహ
మెవ్వరికి లేకయుండఁగ నేలుచుండి
పులియు మేఁకయు నొకచోట జలము త్రాగు
నట్లు గాఁ జేసెఁ గాదె రాజ్యంబు నామె॥ 25

గీ॥ రషియ నేలెడు రారాజు క్రైస్తవులను
బాధపెట్టెడు తురకలవధ నెపమునఁ
టర్కి దేశము చేకొనుట కును మీఁదఁ
గ్రిమముగా నిండియా లోనఁ గాలిడుటకు॥ 26

గీ॥ కపటపుఁదలంపుచేఁ మరుష్యపతిమీఁద
దండయాత్ర వెడలిన వార్తకును రాణి
నిజముగనుఁ గొనుచుఁ దన సైనికుల నెల్లఁ
బంపి పోరాట నోడించె వానినపుడు॥ 27

---

24 ఇతరధనమునకున్ = ఒరులద్రవ్యమునకు, అపేక్షపడనది = కోరనియది, త్రికరణశుద్ధిన్ = మనోవాక్కాయశుద్ధిచే, నుడువుట = చెప్పుట. 25 కలహము = విరోధము. 26 రారాజు = రాజులకురాజు, తుర...నమునన్ = తురకలను జంపుటయనుమిషచే. 27 కప...లంపుచేన్ = చెడ్డయాలోచనచే, దండయాత్ర = యుద్ధప్రయాణము, సైనికులన్ = భటులను, పోరాటన్ = యుద్ధమునందు.

గీ॥ ఎచట ధర్మంబుగలుగునో యచట, జయము
గలుగుననుటకుఁ దనసైనికులనుజంపు
నట్టి బంగాళి సేనలఁ బట్టఁజేసి
యామె యణఁగించుటయె యిందుదాహరణము॥ 28

గీ॥ మఱియు నెవ్వరికెవరికే మతములుండు
వారువానిని వదలంగ వలదు మామ
తంబునంగలియుటయుమా తలఁపుగాద
టంచువచియించె రాణి మహాదరమున॥ 29

గీ॥ తాను రాజ్యంబునకువచ్చు తరుణమందె
మంత్రి యిచ్చిన సైనికమరణము గల
పత్రికంజూచి కన్నీరు వాఱదాని
సైనికుమియింపఁ బడెనని వ్రాసెఁగాదె॥ 30

గీ॥ ట్రాన్స్వాలురణంబు జరగెడునప్డు
సైనికులనెల్ల మిగులఁ బ్రోత్సాహ పఱచి
పర మహీశులగుండెలు పగులునట్లు
జయము వడసెను దామహోత్సాహమొప్ప॥ 31

---

28 తా॥ న్యాయమెక్కడ నుండునో జయమక్కడఁ గలుగు ననుటకు, రాణి, తన సేనమీఁద నెదుర్కొనిన బంగాళీ సేనలను బట్టించి చంపించుటయే యిందు దృష్టాంతము 29 మహాదరమునన్ = మిక్కిలి ప్రేమతో 30 వచ్చుతరుణమందె = వచ్చినవెంటనె, సైనికమరణము = భటుని చావు, పత్రికన్ = కాగితమును. 31 రణంబు = యుద్ధము, పరమహీశుల = శత్రురాజులయొక్క, జయము = గెల్పు.

౩౭. చక్రవర్తిని గారు మన దేశమునకుఁ జేసిన యుపయోగములు.

గీ॥ దేశమందుండు నదుల బంధింపఁజేసె
నానకట్టలఁ గట్టించి యన్ని దెసలఁ
బ్రజలకుం బంటకుపయోగ పడెడురీతిఁ
గాల్వలందవ్వఁ జేసె నాకారణమున॥ 32

సీ॥ చౌటిచే మునుఁగు నిస్సారపు నేలలు
సన్నధాన్యము పండఁ జాలియుండెఁ
దుంగమొలచలకును దొంగవై యొప్పెడు
భూమిని ఫలవృక్షములు జెలంగెఁ
బులులు వాసము చేయు పొదలుగల్గెడు భూమి
రెండుపంటలు పండు రీతినుండె
నుప్పెనఁబండని యూసరక్షేత్రముల్
చెఱకులు పెఱిగెడు చేలనొప్పె॥

గీ॥ రాచపన్నైనఁ జెల్లఁగ రానిమాన్య
ములు కుటుంబంబులం బ్రోవఁ గలుగు పైక
మిచ్చునంతటి యవియయ్యె నిలకు రత్న
గర్భయను నామ మర్థయుక్తంబునయ్యె॥ 33

---

32 బంధింపజేసెన్ = కట్టించెను, అన్నిదెసలన్ = ఎల్ల దిక్కులను.
33 నిస్సారపు నేలలు = బలములేని భూములు, ఊసరక్షేత్రముల్ = పఱ్ఱ నేలలు, మాన్యములు = భూములు, అర్థయుక్తము = ప్రయోజనముతోఁగూడినది.

సీ॥ మెఱుపుదివ్వెలుకంబముల మిఱుమిట్లు గొనునట్లు
తెల్లదిక్కులయందు నేపుమీఱె
నొకదినంబుననూఱు యోజనంబులు పోవు
పొగబండ్లు లూరూరఁ బోవుచుండెఁ
బరదేశవార్తలఁ బదినిముసములకుఁ
దెచ్చెడుతీగెలు హెచ్చియుండెఁ
బట్టణంబులనీటి బాధలేకుండఁగ
నన్నియిండ్లకు జల యంత్రముండె

గీ॥ ధర్మవైద్యంబుచేసెడు స్థానములును
జాబులం గొనితెచ్చెడు స్థానములును
సకల జాతులవారికిఁ జదువునేర్పు
పాఠశాలలు నెల్లెడఁ బెరిగియుండె॥ 34

గీ॥ పయనమన నెప్పు పుట్టించు బాటలెల్లఁ
బాలుపడఁబోసి మెత్తఁగఁ జాలియుండె
నదులదాటఁగ భయమిచ్చు నావలణఁగి
యెల్లతెప్పలను బొగబోడ లేపుమీఱె॥ 35

---

34 ఏపుమీఱెను = [illegible] యోజనంబులు = ఆమడలు, పరదేశవార్తలు = [illegible] సమాచారములు. తీగెలు = (టెలిగ్రాఫు) జలయంత్రము = [illegible] [illegible] = [illegible] ప్రయాణము, బాటలు = త్రోవలు, నావలు = పడవలు.

గీ॥ మూఁడుపైసల కమ్మపై ముఖ్యమైన
సంగతులవ్రాసి యెల్లదేశముల కనుపఁ
దగినజాబుల చోటులంతటను గల్గి
యుండెజనులకు నత్యుపయోగముగను॥ 36

గీ॥ బాలురకు హూణవిద్యనపారశక్తి
గలుగఁగా నన్యవిద్యలఁ గఱపఁబాఠ
శాలలెల్లెడ వ్యాపించె సర్వజనులు
చదువుచుండిరి జ్ఞానంబు గుమరనిపుడు॥ 37

గీ॥ సతులకున్విద్య రామినష్టంబు నెఱఁగి
జాలివడి రాణి తనదు దేశంబునుండి
బాలికావిద్య యనుకల్పపాదపంబు
బీజముల నంపియిచటకుఁ బ్రీతితోడ॥ 38

గీ॥ ఎల్లయూళ్ళలఁ జల్లించి మొలచినవాని
మొలకలనుబెంచఁగా వేల కొలఁదిధనము
సంచులను వెచ్చపెట్టుచు స్వల్పకాల
మందెనభివృద్ధికిందెచ్చె నమితకరుణ॥ 39

---

36 అనుపన్ = పంపుటకు, అత్యుపయోగముగన్ = మిక్కిలి యుపకారముగా, 37 హూణవిద్యన్ = ఇంగ్లీషునందు. అపారశక్తి = అంతములేని సామర్థ్యము, 38 బీజములను = విత్తనములను, 39 వెచ్చపెట్టుచు = ఖర్చుపెట్టుచు, అమితకరుణన్ = మిక్కిలిదయచే.

సీ॥ కన్నెలకును విద్యఁ గఱపు వేతనముల
నిచ్చి యొజ్జల నుంచె నిండ్లకరిగి
యబ్బాలికలఁ గొని యుసదేర నిత్యంబు
పరిచారికలను నేర్పఱిచె మఱియు
బహువిధంబులఁ గుట్టు పనికత్తెలను బెట్టి
కుట్టు నేర్పించు నా గుణవతులకు
వారి యాటలకు విహారస్థలంబుల
నువ్యైలలను గూర్చె యోగ్యముగను

గీ॥ ఏటికొకసారి సేయు పరీక్షలోఁ గృ
తార్థతం జెందు కన్నెల కఖిలభూష
ణములఁ బుస్తకములనంబరములనీయఁ
జెసె నేర్పాటు లహహా యీ చిత్రమేమి ? ॥ 40

గీ॥ ఒక్క కానియుఁ జదివెడు నువిదలకును
వ్యయము లేకుండఁగాఁ జేసి యధికపాఠ
శాలలెల్లెడఁ బెట్టించుసతి మహోప
కారిణిన్ రాణి నుతియింపఁ గాఁదరంబె॥ 41

---

40 కఱపన్ = నేర్పుటకు, వేతనములన్ = జీతములను, కొని యరుదేరన్ = తీసికొనివచ్చుటకు, విహారస్థలంబులన్ = ఆడుకొను చోటులను, యోగ్యముగన్ = తగునట్లుగా, కృతార్థతన్ = చేయఁబడిన ప్రయోజనము కలుగుటను, అంబరములన్ = వస్త్రములను, 41 ఉవిదలకున్ = స్త్రీలకు, వ్యయము = వెచ్చము, మహోపకారిణిన్ = గొప్ప మేలును జేయు దానిని, నుతియింపన్ = పొగడఁగా, తరంబె = శక్యమా ?.

గీ॥ తొంటివారికి నెంతగాఁ దోఁచ లేదొ
యంత ప్రియముగ నట్లుగ నందఱకును
గాంతలకుఁ దెల్వి వినయంబు గలుగునట్టు
లంతకంతకు స్త్రీవిద్య యధికమయ్యె॥ 42

గీ॥ దీని మూలముగా నిప్పుదేశమందు
నతివలకుఁ బాడుసాహస మణఁగిపోయె
సమసి పోయిన వాదురాచారములును
శుచియు మతియును ధృతియును శోభఁ జెందె॥ 43

చ॥ అఱువది నాలుగేండ్లు రవియస్తముఁ జెందని రాజ్యమందు నే
కొఱఁతయు లేక భూజనులకున్ సుఖవృత్తులఁ గూర్చుచుండి చె
చ్చెఱఁదన రాజ్యమభ్యుదయ సిద్ధిగఁ జేసియు ధర్మమార్గమే
ర్పఱిచిన రాణి పుత్రులను బౌత్రులఁ గూఁతులఁ బుత్రపౌత్రులన్॥

---

42 తొంటివారికిన్ = మునుపటివారికి, ప్రియము = ఇష్టము. 43 అతివలకున్ = స్త్రీలకు, పాడుసాహసము = చెడ్డచొరవ, సమసిపోయినవి = నశించిపోయినవి, ధృతి = ధైర్యము, 44 రవి = సూర్యుఁడు, అస్తముఁజెందని రాజ్యమందు = [illegible] రాజ్యమందు, సుఖవృత్తులన్ = మంచిస్థితులను, చెచ్చెఱన్ = శీఘ్రముగా, అభ్యుదయసిద్ధిగన్ = వృద్ధిపొందునట్లుగా, పౌత్రులన్ = మనుమలను.

వ॥ పడసి యానందంబునం జూచికొనుచు 1901 వ సంవత్స
రంబున మన కాధునిక చక్రవర్తులగు నెడ్వర్డు చక్రవర్తి
గారికి రాజ్యభారం బొసంగి సకల సంపత్సమృద్ధంబగు
కాలంబున సహస్రమాస జీవినియయ్యు లోకైక పూజ్యు
రాలును సకల జనోపకారిణియు నగు శ్రీ విక్టోరియా
చక్రవర్తిని, కాలధర్మంబు నొందినదని చెప్పుటయు వినుట
యు విచారకారణంబైన నామె శాశ్వతకీర్తి శరీరంబున
జీవించి యున్నదనియే సంతసింపఁదగును. మఱియు నిక్కా
రణంబున 45

గీ॥ తనువు శాశ్వతమనినమ్మఁ దగదుకీర్తి
శాశ్వతముగాన దానికి సడ్డ వడుఁడు
ఎంతవారికిఁ గష్టంబు లేనిమరణ
మేనిఁదప్పదు రాణియె యిందుఁదెలుపు॥ 46

ఆ॥ కాన సుదతులార! కాంచివిక్టోరియా
రాణిగుణములింపు శ్రద్ధతోడ
భర్తృ భక్తి సత్య పరిపాలనంబును
గర్వపడమిఁ జెందఁ గాఁదగుఁగద॥ 47

వ॥ ఆధునికచక్రవర్తులు=ఇప్పటి ప్రభువుగారు, సకల...కాలంబునన్=అన్నిసంపదలతోఁగూడిన సమయంబునన్, సహస్ర...విని=వేయినెలలు బ్రతికినది, కాలధర్మంబున్=మరణమును, విచారకారణంబు=దుఃఖహేతువు, 45 తనువు=దేహము, తెలుపు=మార్గము. 46 తా॥ కాఁబట్టి, ఓకాంతలారా! ఈగ్రంథమునందు, రాణిగారిమంచిగుణములను చదివి పతిభక్తి, నిజముచెప్పుట, గర్వములేకుండుట, యీగుణములను మీరునేర్చుకొనఁదగును.

ఆ॥ ఈమె తనయుఁడిప్పు డేలుచుండెను భూమిఁ
దల్లివలెనె మిగుల ధర్మముగను
దల్లికంటె మిగుల దార్ఢ్యంబు నాయువు
నితని కిచ్చుఁగాత యీశ్వరుండు॥ 48

క॥ పందొమ్మిది వందలమూఁ
డుందగ వర్షములు క్రీస్తు డుంబుట్టు రచిం
చెం దరుణి ధర్మబోధిని
సుందరముగ సూర్యశాస్త్రి సులభపుశైలిన్॥ 49

శ్రీ. పరమపవిత్ర హరితసగోత్రమల్లాద్యన్వయ
ప్రకాశక రామస్వామి శాస్త్రి పౌత్రుండును
శ్రీరామావధాని పుత్రుండునగు సూర్య
నారాయణ శాస్త్రిచే రచింపఁ
బడిన స్త్రీధర్మ బోధిని

సమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ

---

47 తనయుఁడు = కొడుకు, దార్ఢ్యంబు = బలమును, ఆయువు = ఆయుర్దాయమును.

ERRATA.

Pge.	Line.				
Preface.	12	*for*	'unrivalled alone'	*read*	'unrivalled and alone.'
6	20	,,	స్నేహముతో	,,	ప్రీతితో
7	21	,,	ఎరగవలయునన్	,,	ఎఱగవలయున్
,,	23	,,	వస్తులను	,,	వస్తువులను
11	5	,,	తోడబుట్లువు	,,	తోడబుట్టువు
30	4	,,	మెరి	,,	మేరీ
31	2	,,	నిహాటియు	,,	నిటాలియన్